IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస
iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana
హైదరాబాద్ శనివారం 18-07-2026 సంపుటి :10 సంచిక :361 పేజీలు 8 వెల. రూ॥ 4 /-

# భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి

హైడ్రోజన్ రైలుతో నూతన శకం ఆరంభం
తొలి రైలును జెండా ఊపి ప్రారంభించిన మోడీ
అనేక ప్రత్యేకతలతో పర్యావరణహితంగా తయారీ



న్యూఢిల్లీ,జులై17(): భారతీయ రైల్వే చరిత్రలో మరో మైలురాయి చేరింది. భారత రైల్వే చరిత్రలో నూతన శకం ఆరంభమైందనే చెప్పాలి. రైల్వే రంగంలో పర్యావరణహిత విధానాలను ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు పడింది. దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు శుక్రవారం పట్టాలెక్కింది. హైడ్రోజన్‌తో నడిచే తొలి రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. హరియాణాలోని జింద్–సోనిపట్ మధ్య 89 కిలోమీటర్ల మార్గంలో ఈ రైలు ప్రయాణించనుంది. ఉత్తర రైల్వేలో ప్రయోగాత్మక ప్రాజెక్టుగా దీనిని ప్రవేశపెట్టారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ సాంకేతికతను రైల్వేలో వినియోగిస్తున్నారు. హైడ్రోజన్ ద్వారా విద్యుదుత్పత్తి చేసి రైలును నడిపే ఈ సాంకేతికతను డీజిల్ ట్రైన్స్‌కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌లో హైడ్రోజన్ నిల్వ, ఇంధనం నింపే ప్రత్యేక సదుపాయాలనూ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో భారత్ చేరడం గర్వకారణం. స్వచ్ఛమైన, సుస్థిర సాంకేతికతను రైల్వే రంగంలో విస్తరించేందుకు ఇది కీలక అడుగుగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. హైడ్రోజన్ రైలు సేవలను ప్రారంభించిన దేశాల జాబితాలో ఇప్పుడు భారత్ కూడా చేరింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. రానున్న కాలంలో మరిన్ని మార్గాల్లో ఈ సేవల్ని విస్తరించే అవకాశాలున్నాయి. ఇది రైల్వే రంగంలో కాలుష్య నియంత్రణ, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, స్వచ్ఛ ఇంధన వినియోగానికి కొత్త దిశను చూపనుంది. జర్మనీ, జపాన్, చైనా, అమెరికా వంటి దేశాలు హైడ్రోజన్ ఆధారిత రైలు సాంకేతికతను ఇప్పటికే అభివృద్ధి చేస్తున్నాయి. కాగా.. ప్రపంచంలోనే తొలి హైడ్రోజన్ ప్యాసింజర్ రైలును జర్మనీ ప్రవేశపెట్టింది. 2002లో అల్‌స్టోమ్ కొరాడియా ఐలింట్ రైలు ఎలాంటి ఇంధనం లేకుండా 1,175 కి.మీ. ప్రయాణించి రికార్డు సృష్టించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో 2024లో తొలి హైడ్రోజన్ రైలు సేవలు ప్రారంభమయ్యాయి. అయితే.. 2027 నాటికి జపాన్.. తొలి హైడ్రోజన్ హైబ్రిడ్ రైలును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. దేశంలో ప్రారంభం అయిన ఈ హైడ్రోజన్ రైలు తొలుత ఉత్తర రైల్వే పరిధిలోని జింద్–సోనిపత్ సెక్షన్‌లో నడుస్తుంది. 89 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. మధ్యలో 12 స్టేషన్లలో ఆగుతుంది. 10 కోచ్‌లతో ఈ రైలును అందుబాటులోకి తెచ్చారు. ఇందులో 2600 మంది ప్రయాణించొచ్చు. త్వరలోనే కల్కా–శిమ్లా వంటి సాంస్కృతిక వారసత్వ రైల్వే లైన్‌లోనూ హైడ్రోజన్ పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో అందుబాటులో ఉన్న విద్యుత్ రైళ్లు.. పైన ఉండే కరెంటు తీగల నుంచి విద్యుత్‌ను తీసుకుంటాయి. ఇక, సంప్రదాయ డీజిల్ రైలు ఇంజిన్లు ఇంధనాన్ని మండించి యాంత్రిక శక్తిని ఉత్పత్తి చేస్తాయి. హైడ్రోజన్ రైలు సొంతంగా కరెంట్‌ను ఉత్పత్తి చేసుకుంటుంది. దీని కోసం రైల్లో 'ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబ్రేన్ ఫ్యూయెల్ సెల్' అనే చిన్నపాటి పవర్‌ప్లాంట్ ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా హైడ్రోజన్ రైళ్లు ఇంకా ఆరంభ దశలోనే ఉన్నాయి. తొలిసారిగా జర్మనీ దీన్ని ప్రవేశపెట్టింది. ఫ్రాన్స్, ఇటలీ, చైనా, జపాన్ వంటి దేశాలు ప్రయోగాత్మకంగా నడపడమో లేక పరిమితంగా వినియోగంలోకి తీసుకురావడమో చేస్తున్నాయి. 1,200 కిలోవాట్ల సామర్థ్యం ఉండే ఫ్యూయెల్ సెల్‌లో హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య జరుగుతుంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తవుతుంది. హైడ్రోజన్‌ను ట్యాంకుల రూపంలో రైలు మోసుకెళుతుంది. ఆక్సిజన్‌ను పరిసరాల్లోని గాలి నుంచి సేకరిస్తుంది. ఇలా ఉత్పత్తయిన విద్యుత్.. రైలులోని ట్రాక్షన్ మోటార్లకు శక్తిని అందిస్తుంది. అవి చక్రాలను నడుపుతాయి. దీని ప్రొపల్షన్ వ్యవస్థ సామర్థ్యం 3,200 హెచ్‌పీ. దీంతో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినియోగంలో ఉన్న శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా ఇది నిలిచింది. ఇది గంటకు 75 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఇది శుద్ధ ఇంధన పరిజ్ఞానం. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి, వేడి మాత్రమే ఉప ఉత్పత్తులుగా వెలువడతాయి. ఇందులో దహనచర్య జరగదు. అందువల్ల హానికారక పొగ, కర్బనఉద్గారాలు వెలువడవు. ధ్వని కూడా తక్కువే. రైల్లోని నాన్‌స్టాప్ వెంటిలేషన్ వ్యవస్థ.. గాలి ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా చూస్తుంది. అందువల్ల ఏదైనా లీకేజీ తలెత్తినా అది గాల్లోకి వెళ్లి, పలుచబడిపోతుంది. ప్రమాదాన్ని గుర్తిస్తే.. ఆటోమేటిక్ షట్‌ఆఫ్ వ్యవస్థ తనంతట తాను హైడ్రోజన్ సరఫరాను నిలిపివేస్తుంది. ఈ రైల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థలు ఉన్నాయి. అవి హైడ్రోజన్ లీకేజీలు, వేడి, మంటలు, పొగ వంటి ముప్పులపై ఎప్పటికప్పుడు కన్నేసి ఉంచుతాయి. ఏదైనా సమస్య ఉత్పన్నమైతే సెకన్లలోనే అప్రమత్తం చేస్తాయి. భద్రతకు ప్రాధాన్యమిస్తూ లోకోపైలట్ క్యాబిన్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు.

# జాతీయ రాజకీయాల్లో దుమారం రేపుతున్న 'నియోజకవర్గాల పునర్విభజన బిల్లు'



న్యూఢిల్లీ, జులై 16: దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను వచ్చే వారం ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తిరిగి ప్రవేశపెట్టాలని భావిస్తోంది. గత ఏప్రిల్ బడ్జెట్ సమావేశాల్లో రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల (2/3తీట) మెజారిటీని సాధించలేకపోవడంతో ఈ బిల్లు వీగిపోయిన సంగతి తెలిసిందే. అయితే, ఈసారి ఎలాగైనా సంఖ్యా బలాన్ని కూడగట్టుకుని బిల్లులను గట్టెక్కించాలని ఎన్డీయే (ఔఆం) సర్కార్ పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో జరిగిన ఎన్డీయే మంత్రుల అత్యున్నత స్థాయి సమావేశంలో పార్లమెంటరీ వ్యూహానికి తుది రూపునిచ్చారు.

**దక్షిణాది భయాలను పోగొట్టేందుకు '50 శాతం ఫార్ములా'!**

లోక్‌సభ సీట్ల పునర్విభజన జరిగితే జనాభా తక్కువగా ఉన్న దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయనే ఆందోళన మొదటి నుంచీ ఉంది. ఈ ప్రాంతీయ అసమానతలను అరికట్టేందుకు, అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా లోక్‌సభ సీట్ల సంఖ్యను 50 శాతం పెంచేలా కేంద్రం కొత్త ముసాయిదాను సిద్ధం చేస్తోందని తెలుస్తోంది.

ప్రతిపక్షాల డిమాండ్: ఈ 50 శాతం సీట్ల పెంపు హామీని మౌఖికంగా కాకుండా, బిల్లులోనే లిఖితపూర్వకంగా చేర్చాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. ఎన్సీపీ (శరద్ పవార్) నేత సుప్రియా సూలే కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ.. ప్రభుత్వం తమతో చర్చలు జరిపిందని, 50 శాతం పెంపు నిబంధనను బిల్లులో పొందుపరిస్తేనే మద్దతుపై చర్చిస్తామని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ – డీఎంకే మధ్య విభేదాలపై కేంద్రం కన్ను**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్, డీఎంకే (ఆఓఐ) మధ్య తలెత్తిన తాజా రాజకీయ విభేదాలు, దూరాన్ని కేంద్రం చాలా నిశితంగా గమనిస్తోంది. డీఎంకే ఎంపీల సమావేశంలో పార్టీ అధినేత ఎం.కె.స్టాలిన్ స్పందిస్తూ.. బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాక మెరిట్ ఆధారంగానే నిర్ణయం తీసుకుంటామని, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ లేదా బీజేపీ వైపు గుడ్డిగా వెళ్లబోమని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో డీఎంకేకు ఉన్న 22 మంది ఎంపీలు, ఎన్సీపీ (ాఖ) కి చెందిన 8 మంది ఎంపీల మద్దతు లభిస్తే.. బిల్లు ఆమోదానికి అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ మార్కును ఎన్డీయే సులభంగా అధిగమించే అవకాశం ఉంది.సంఖ్యాబలం పరంగా చూస్తే, 543 మంది సభ్యులున్న లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీకి 362 సీట్లు అవసరం. ప్రస్తుతం మూడు సీట్లు ఖాళీగా ఉండటంతో, లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీకి అవసరమైన సభ్యుల సంఖ్య 360కి తగ్గింది. ఏప్రిల్‌లో బిల్లు ఓడిపోయినప్పుడు, బిల్లుకి అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి.


**స్వతంత్రులు, చిన్న పార్టీల మద్దతు**

ఏప్రిల్‌లో బిల్లు పెట్టినప్పుడు లోక్‌సభలో ఎన్డీయే లేదా ఇండియా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న స్వతంత్ర ఎంపీలు బిల్లుకు అనుకూలంగా ఓటేశారు. ఈ డీలిమిటేషన్ బిల్లు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడి ఉండటంతో మొత్తంగా ఐదుగురు ఎంపీలు ఆ రోజు అనుకూలంగా మారారు.అధికారిక కూటమి బలం కంటే ప్రభుత్వం మరో 5 ఓట్లు అదనంగా సాధించగలిగింది కానీ, రాజ్యాంగ సవరణకు కావలసిన 352 మెజారిటీ మార్కు కంటే ఇది చాలా తక్కువ కావడం వల్ల అప్పట్లో 54 ఓట్ల తక్కువతో బిల్లు వీగిపోయింది.స్వతంత్రులు, చిన్న పార్టీల మద్దతుఏప్రిల్‌లో బిల్లుకు అనుకూలంగా పడిన ఓట్లు: 298బిల్లుకు వ్యతిరేకంగా పడిన ఓట్లు: 230తటస్థంగా ఉన్నవారు 0మొత్తం హాజరై ఓటు వేసిన సభ్యులు: 528కూటమి వెలుపలి నుంచి అదనంగా వచ్చినవి (స్వతంత్రులు + క్రాస్ ఓటింగ్): +5 ఓట్లుఇప్పుడు.. రాబోయే వర్షాకాల సమావేశాల్లో ఎన్డీయే తన కూటమి బలానికి తోడుగా... తృణమూల్, ఉద్ధవ్ శివసేన తిరుగుబాటు ఎంపీల (+26 ఓట్లు) మద్దతును కూడా అధికారికంగా సాధించుకుంది కాబట్టి, ఎన్డీయే బలం 293 నుంచి 319కి పెరిగింది.

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్...

భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు
సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డికి
కృతజ్ఞతలు: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ జూలై 17)పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ. 20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల (టీఆర్‌ఆబీ) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరుల్ని తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఇక్కడ లభించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ఈ



ప్రతిష్ఠాత్మక న్యాక్ సెంటర్ ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీట్ల పునర్విభజనపై డీఎంకే సంచలన నిర్ణయం..

కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా ఒంటరిగా ముందుకు!



న్యూఢిల్లీ/చెన్నై, జులై 17: దేశంలో త్వరలో జరగబోయే పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై తమిళనాడు ప్రధాన ప్రతిపక్షం డీఎంకే (ఆఓఐ) అత్యంత కీలకమైన, స్వతంత్ర నిర్ణయం తీసుకుంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా (ఎ.ఔ.ఆ.ఎ.ం) కూటమితో సంబంధం లేకుండా ... రాష్ట్ర ప్రయోజనాలు, దక్షిణాది హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఈ బిల్లుపై కాంగ్రెస్‌తో ఎలాంటి ముందస్తు సంప్రదింపులు జరపకుండానే, సొంతంగా నిర్ణయం తీసుకుని పార్లమెంట్‌లో గళమెత్తాలని డీఎంకే అధినాయకత్వం నిర్ణయించింది.ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ అక్కడ నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పార్టీ ఎంపీలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో లోక్‌సభ స్థానాల పునర్విభజన వల్ల తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలకు జరిగే నష్టంపై సుదీర్ఘంగా చర్చించారు. 'తమిళనాడు ప్రజల గొంతుకగా పార్లమెంట్‌లో మన ఎంపీలు గళం విప్పాలి. రాష్ట్ర హక్కులను, ప్రజల ప్రయోజనాలను కాపాడటమే మన ఏకైక లక్ష్యం' అని ఎం.కె.స్టాలిన్ చెప్పారు.డీఎంకే ఎంపీల సమావేశంలో చర్చకు వచ్చిన కీలక అంశాలు:మెరిట్ ఆధారంగానే నిర్ణయం: పార్లమెంట్‌లో ప్రభుత్వం అధికారికంగా బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత... దానిలోని లోటుపాట్లు, నిబంధనలను పరిశీలించి మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని డీఎంకే వర్గాలు స్పష్టం చేశాయి. 50 శాతం సీట్లు పెరిగే అవకాశంపై చర్చ: భవిష్యత్తులో లోక్‌సభ సీట్ల సంఖ్య దాదాపు 50 శాతం పెరిగే అవకాశం ఉందన్న అంచనాలపై ంలో డీఎంకే ఎంపీలు విస్తృతంగా చర్చించారు.సీట్ల నిష్పత్తిపై 'తగ్గేదే ఉండదు': జనాభా నియ ంత్ర ణను సమర్థవంతంగా అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంట్‌లో తమ ప్రాతినిధ్యాన్ని (సీట్ల నిష్పత్తిని) కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే, దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటా ఏమాత్రం తగ్గకుండా పాత నిష్పత్తినే కొనసాగించాలనే ప్రతిపాదనపై కట్టుబడి ఉండాలని, విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవాలని డీఎంకే నిర్ణయించింది.

# రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేయాలి

నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు
తప్పవు : మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ జూలై 17.రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రవాణా కమిషనర్ కార్యాలయంలో రవాణా శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,



ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే సీజ్ చేయాలని ఆదేశించారు.చెక్‌పోస్టులు రద్దు చేసిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేసిన మంత్రి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని మరింత సమర్థవంతంగా వినియోగించి తనిఖీలను పెంచాలని సూచించారు. జూన్ 8 నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా వేసిన మొబైల్ స్క్వాడ్ ల పని తీరును సమీక్షించారు.త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయాలని పేర్కొన్నారు.అలాగే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్..

నగదు రహిత వైద్య సేవల ప్రారంభం..




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఔఇఉూ పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులను ప్రారంభించారు. అలాగే ఇఉూఅ ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు.ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు.

IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

# సంపాదకీయం

## ఇస్రోలో ఏం జరుగుతోంది,...

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఐఎస్ఆర్వో) ఇటీవలి నెలల్లో తన అనుభవజ్ఞులైన సైంటిస్టులను కోల్పోతోంది. ఈ పరిణామం దేశంలోని అత్యంత ముఖ్యమైన అంతరిక్ష కార్యక్రమాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనిని అడ్డుకోవడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్(డీవోఎస్) తక్షణ చర్యలు తీసుకుంటోంది.కొన్ని నెలలుగా ఐఎస్ఆర్వో నుంచి 100 నుంచి 120 మంది సైంటిస్టులు రాజీనామా చేశారు. ఇందులో అనుభవం, నైపుణ్యం ఉన్న వారు కూడా ఉన్నారు. వంద మందికిపైగా సైంటిస్టులు ఇస్రోను వీడడం మామూలు విషయం కాదు. సంస్థలో ప్రతీ సైంటిస్టు పని అనుభవం, జ్ఞానం అనేది సంస్థకు ఒక ఆస్తి. వంద మందికిపైగా సంస్థను వీడడం మిషన్ల నాణ్యత, టైమ్‌లైన్లపై నేరుగా ప్రభావం చూపుతుంది.భారతదేశం మానవ సహిత అంతరిక్ష యాత్ర (గగన్‌యాన్)వంటి చారిత్రాత్మక మిషన్లను చేపట్టింది. ఇలాంటి ప్రాజెక్టులలో పనిచేసే సైంటిస్టులు రాజీనామా లేదా వాలంటరీ రిటైర్‌మెంట్ కోరినప్పుడు, వాటిని వెంటనే ఆమోదించవద్దని ఇస్రో కేంద్రాలకు డీవోఎస్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. బదులుగా, అలాంటి అభ్యర్థనలను డీవోఎస్‌కు పంపి, అక్కడి నుంచి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇది సాధారణ ఆదేశం కాదు. కీలక మిషన్లలో పనిచేసే నిపుణులను త్వరగా కోల్పోకుండా రక్షించేందుకు తీసుకున్న జాగ్రత్త చర్య.డీవోఎస్ జోక్యం చేసుకోవడం రెండు విషయాలను స్పష్టం చేస్తోంది. ఒకటి ఇస్రోలోని అనుభవజ్ఞులైన సైంటిస్టులను నిలుపుకోవడం ఎంత ముఖ్యమో అర్థం చేసుకుంది. రెండోది సంస్థలోని మానవ వనరుల నిర్వహణను కేంద్రీకృతం చేయాలనుకుంటోంది. ప్రతి రాజీనామా అభ్యర్థనను వ్యక్తిగతంగా పరిశీలించి, సంస్థకు అవసరమైన నైపుణ్యాలను కాపాడుకోవాలన్నది ఈ ఆదేశాల ముఖ్య ఉద్దేశం. ఇది సంస్థలోని పని వాతావరణం, పరిహారం, కెరీర్ అవకాశాల వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.ఇస్రో వంటి సంస్థలో సైంటిస్టుల రాజీనామాలు కేవలం వ్యక్తిగత నిర్ణయాలు మాత్రమే కావు. అవి సంస్థలోని నిర్వహణ, ప్రోత్సాహకాలు, బాహ్య అవకాశాలు వంటి విస్తృత కారణాలను ప్రతిబింబిస్తాయి. అనుభవజ్ఞులైన వారు బయటకు వెళ్లడం వల్ల కొత్తగా వచ్చే వారికి ఆ జ్ఞానాన్ని బదిలీ చేయడం కష్టమవుతుంది. పని ఒత్తిడి తగ్గించడం, మెరుగైన పరిహారం, కెరీర్ వృద్ధి అవకాశాలు, ప్రైవేట్ రంగంతో పోటీపడే విధంగా విధానాలు రూపొందించడం వంటివి ఆలోచించాల్సిన అవసరం ఉంది.ఇస్రో భారతదేశ అంతరిక్ష లక్ష్యాలకు మూలస్తంభం. దాని విజయం సైంటిస్టుల ప్రతిభ, అంకితభావంపై ఆధారపడి ఉంది. డీవోఎస్ ఇచ్చిన ఆదేశాలు ఈ ప్రతిభను రక్షించడానికి తీసుకున్న ముందస్తు చర్యగా కనిపిస్తున్నాయి. అయితే, ఇది కేవలం ఆదేశాలతో మాత్రమే సాధ్యం కాదు. సంస్థలోని వాతావరణం, అవకాశాలను మెరుగుపరచడం ద్వారానే దీర్ఘకాలికంగా ప్రతిభావంతులను నిలుపుకోవచ్చు.ఇస్రో మెమో గురించి అడిగిన ప్రశ్నకు సింగ్ సమాధానమిస్తూ.. అది కేవలం పరిపాలనా కారణాలతోనే జరిగిందని చెప్పారు. "లేదు, అది ఎందుకంటే... మరింత పరిణతి చెందిన స్థాయిలో నిర్ణయం తీసుకునేందుకు వీలుగా పరిపాలనా కారణాల వల్ల అలా చేశాం" అని కేంద్ర మంత్రి అన్నారు. ఇస్రోలో చాలా మంది ఉద్యోగులు ఉన్నారని, కొందరు వెళ్లిపోతుంటే మరికొందరు కొత్తగా చేరుతుంటారని ఆయన అన్నారు. "చాలా మంది వెళ్లారు, చాలా మంది వచ్చారు" అని చెబుతూ ఈ విషయంలో ఎలాంటి వివాదం లేదని ఆయన స్పష్టం చేశారు. కూడంకుళం అణు విద్యుత్ కేంద్రంలో ఏమీ జరగనప్పుడు సమీక్షించాల్సిన అవసరం ఏముందని మంత్రి ప్రశ్నించారు.ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్ సోమనాథ్ చెన్నైకు చెందిన ప్రైవేట్ అంతరిక్ష సంస్థ అగ్నికుల్ కాస్మోస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అబ్జర్వర్‌గా చేరారు. జనవరి 2025 వరకు ఇస్రో ఛైర్మన్‌గా కొనసాగిన కాలంలోనే జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్–3 విజయవంతంగా ల్యాండింగ్, భారత్ తొలిసారిగా సూర్యుడిపై అధ్యయనం కోసం ప్రయోగించిన ఆదిత్య– ఎల్1 వంటి పలు చారిత్రాత్మక మిషన్లు చేపట్టారు.ఇక, భారత భవిష్యత్తు అంతరిక్ష మిషన్లపై అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి బదులిస్తూ.. గతంలో ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ వ్యాఖ్యలను గుర్తుచేశారు. అంతరిక్షంలోకి ఒక మనిషిని పంపడం సులభమే కానీ, తిరిగి సురక్షితంగా తీసుకురావడం కూడా అంతే కష్టంతో కూడుకున్న పని అని చెప్పారు.. ఆ విధంగానే క్రూ మాడ్యూల్ ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పుడు సోమనాథ్ ఆ పదవిలో లేనంత మాత్రాన గగన్‌యాన్ మిషన్ ఆగిపోయిందని అర్థం కాదు. అలా జరగదు కూడా. పైగా ఇస్రోలో పనులు నిరంతరాయంగా సాగుతాయి. పదవీవిరమణ చేసినవారు, మాజీ శాస్త్రవేత్తలు ఈ ప్రాజెక్టులలో భాగస్వాములుగా కొనసాగుతారు. అక్కడ పని సంస్కృతి చాలా భిన్నంగా ఉంటుంది" అని జితేంద్ర సింగ్ అన్నారు.యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ , విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ వంటి ఇస్రో కేంద్రాలకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ సోమవారం జారీ చేసిన అంతర్గత మెమోలో కీలక ఆదేశాలు ఇచ్చింది. ప్రతిష్టాత్మక మానవ సహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్', ఇతర ముఖ్యమైన మిషన్లతో ముడిపడి ఉన్న గ్రూప్ 'ఎ' సైంటిఫిక్, టెక్నికల్ సిబ్బంది రాజీనామాలను లేదా స్వచ్ఛంద పదవీ విరమణ అభ్యర్థనలను సాధారణ పద్ధతిలో ఆమోదించవద్దని ఆదేశించింది.

# సాఫ్ట్ వేర్ నుంచి సాగువైపు...

నిజామాబాద్, జూలై 17, (న్యూస్ పల్స్)నేటి తరం యువత చదువు పూర్తి కాగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సంపాదించాలనో.. లక్షలు ఖర్చు చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా, లండన్ వంటి విదేశాలకు వెళ్లాలనో కలలు కంటుంది. కానీ.. తెలంగాణకు చెందిన ఒక సాధారణ రైతు బిడ్డ మాత్రం ఆ గ్లామరస్ ఐటీ ప్రపంచాన్ని, విదేశీ అవకాశాలను కాలదన్ని తాను పుట్టిన మట్టిలోనే వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించింది. నిజామాబాద్ జిల్లా చింతలూరు గ్రామానికి చెందిన సంజనా రెడ్డి సరికొత్త అగ్రి ఎంట్రపెన్యూర్‌గా మారి నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటోంది. ఆమె సక్సెస్ జర్నీ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారడమే కాకుండా.. లక్షలాది మంది నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది.సంజనా రెడ్డి ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత మంచి ఐటీ కంపెనీలో ఉద్యోగం సంపాదించింది. కానీ ఆ ఉద్యోగంలో చేరలేదు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లాలనే లక్ష్యంతో ఎఇఒూ, ఉఖీఇ పరీక్షలు రాసి, మంచి స్కోర్‌తో అమెరికాలోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీలో అడ్మిషన్ కూడా సాధించింది. అంతా సిద్ధమై అమెరికాకు పయనమయ్యే సమయంలో ఆమె తనను తాను ఓ ప్రశ్న వేసుకుంది. 'ఉన్నత చదువుల కోసం నా సొంత ఊరిని, దేశాన్ని విడిచి విదేశాలకు ఎందుకు వెళ్లాలి ? నేను చదువుకున్న చదువును, టెక్నాలజీని ఇక్కడే నా కళ్ల ముందే ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఎందుకు ఉపయోగించకూడదు ?' అని ఆలోచించింది.తాను ఒక రైతు బిడ్డ కావడంతో చిన్నతనం నుండి రైతులు పడే కష్టాలను, నష్టాలను సంజన కళ్లారా చూసింది. నెలల తరబడి ఎండనక, వాననక కష్టపడి పంట పండిస్తున్నప్పటికీ దళారీల వల్ల, మార్కెట్ ఒడిదుడుకుల వల్ల రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని గ్రహించింది. ఈ సమస్యకు టెక్నాలజీ, వ్యాపార ఆలోచనలతో చెక్ పెట్టాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే తను రోజూ పొలంలో చేసే పనులను, వ్యవసాయ జీవన విధానాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ప్రారంభించింది. అలా ఆమె పోస్ట్ చేసిన పసుపు సాగు గురించిన ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యింది. ఆ వీడియో తెచ్చిన క్రేజ్‌తో ప్రజలు నేరుగా తమ పొలం నుంచే స్వచ్ఛమైన పసుపును కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపించారు.ఈ ఊహించని అవకాశాన్ని వ్యాపారంగా మార్చుకుంటూ ఆమె 'ఇందూరు ఫార్మ్స్' అనే ఈ–కామర్స్ స్టార్టప్‌ను ప్రారంభించింది. రైతుల నుంచి పంటను నేరుగా ఎటువంటి దళారీల ప్రమేయం లేకుండా మంచి ధరకు కొనుగోలు చేసి డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా నేరుగా వినియోగదారులకు డెలివరీ చేయడం ప్రారంభించింది. నేడు ఈమె వ్యాపారం కేవలం

తెలంగాణకే పరిమితం కాకుండా.. ఆంధ్రప్రదేశ్, బెంగళూరు, చెన్నై వంటి దేశంలోని ప్రధాన మెట్రో నగరాలకు విస్తరించింది.సంజన విజయగాథపై సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆమె ఎక్కడ పుట్టిందో.. ఆ మూలాల నుంచే ఎదగాలని నిర్ణయించుకోవడం అత్యంత స్ఫూర్తిదాయకమని అంటున్నారు. నిజమైన మార్పు ఎప్పుడూ మూలాల నుంచే మొదలవుతుందని.. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చి ఇంత పెద్ద వ్యాపారాన్ని నిర్మించడం అద్భుతమని, తాను జీవితాంతం చూసిన సమస్యకు టెక్నాలజీతో పరిష్కారం కనుగొన్న సంజన నిజమైన ఎంట్రప్రెన్యూర్ అని నెటిజన్లు కొనియాడుతున్నారు. రైతు కూతురిగా మొదలైన ఆమె ప్రయాణం.. నేడు వందలాది మంది రైతులకు దిక్సూచిగా మారిందని ప్రశంసిస్తున్నారు. నిజంగా సంజనా ప్రయాణం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం.

# బోధన్ లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు నిధులు మంజూరు

మెరుగైన సేవల ద్వారా ఆసుపత్రికి ప్రత్యేక గుర్తింపు కల్పిస్తామని వెల్లడి

హాస్పిటల్ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష పక్షం రోజులకు ఒకసారి సమీక్షా

సమావేశం నిర్వహించాలని ఆదేశం ఆసుపత్రిలో అపరిశుభ్రతపై కలెక్టర్

అసంతృప్తి పారిశుధ్య కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం

నిజామాబాద్, జూలై 17 : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్ బ్లాక్, కాన్పుల విభాగం, ఇమ్యూనైజేషన్ గది, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ తదితర విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణను, శిథిలావస్థకు చేరిన ఐసోలేషన్ వార్డు భవనాన్ని పరిశీలన జరిపారు. ఆసుపత్రి ఆవరణ, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుధ్య కాంట్రాక్టు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. పరిస్థితిలో మార్పు రాకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరించారు.



అనంతరం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డితో కలిసి బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి రికార్డులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బ్యాంకు స్టేట్ మెంట్లను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. బాన్సువాడ తో పాటు సరిహద్దు ప్రాంతాల నుండి గర్భిణీలు ఈ ఆసుపత్రిని సందర్శిస్తున్నారని, ప్రతి నెల సగటున 200 వరకు కాన్పులు జరుగుతున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో బర్త్ వెయిటింగ్ రూం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మెడికో లీగల్ కేసులు కూడా ఎక్కువగానే వస్తున్నందున, భద్రతాపరమైన అంశాల రీత్యా బోధన్ ఆసుపత్రిలో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా పోలీసు శాఖకు ప్రతిపాదిస్తామని తెలిపారు. వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై నమ్మకాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు నాణ్యమైన సేవలు అందించేలా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అవసరమైన మౌలిక సదుపాయాలను, వైద్యులను, సిబ్బందిని సమకూరుస్తామని, అయినా కూడా వైద్య సేవలలో లోపాలు ఉంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు.

# చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీరాములు అందెల

ఆటో భరత్ కు మద్దతుగా పోస్టర్లను విడుదల చేసిన శ్రీరాములు అందెల



ఇటీవల వనపర్తి జిల్లాకు చెందిన చంచరి భరత్ కుమార్ ఆటో డ్రైవర్ గా తన జీవనాన్ని కొనసాగిస్తూ తన ఆటో వెనక మతం మారడం అనేది తండ్రిని మార్చుకోవడంతో సమానం....ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరు హిందువులే అని రాయగ ఆ యొక్క ఆటోను అత్తాపూర్ లో అన్యమతస్తుడు అడ్డుకొని పరుష పదజాలంతో దూషించి ఆటో భరత్ పై దాడి చేసిన నేపథ్యంలో ఈరోజు ఆటో భరత్ కు మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు గారు మహేశ్వరం నియోజకవర్గ కాషాయ శ్రేణులతో కలిసి చార్మినార్ లోని శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆటో భరత్ రాసిన వ్యాఖ్యలతో కూడిన వాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హిందువులపై మరియు ఆలయాలపై దాడులు పెరుగుతున్నాయని ఆరోపించారు. హిందూ సమాజం తమ మత విశ్వాసాలను వ్యక్తీకరించే హక్కును కాపాడాలని, ఆటో భరత్‌పై జరిగిన దాడి ఘటనపై ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ సమాజానికి సంబంధించిన ప్రతి అంశంలో బీజేపీ అండగా ఉంటుందని, భావ ప్రకటన స్వేచ్ఛను ప్రతి ఒక్కరికీ సమానంగా పరిరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి గారు, చాంద్రాయణగుట్ట కంటెస్టెడ్ ఎమ్మెల్యే మహేందర్, బిజెపి రాష్ట్ర నాయకులు, రంగారెడ్డి, భాగ్యనగర్, గోల్కొండ జిల్లాల బిజెపి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా మోర్చా నాయకురాలు, మరియు బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









నాదర్ గుల్– బడంగ్ పేట రోడ్డు బాగుచేయండిప్రమాదాలతో యువకులు ప్రాణాలు కోల్పోతున్నారుకేఎల్ఆర్ కు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నేతలుఇయ్యాల తెలంగాణ:నాదర్ గుల్, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో అనేక ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీలు, టాటా కంపెనీలు ఉండటంతో నిత్యం నాదర్ గుల్ ? బడంగ్ పేట ప్రధాన రహదారి రద్దీగా మారింది. కొద్ది నెలలుగా రోడ్డును సగం సగం వేసి వదిలేయటంతో వాహన ప్రమాదాలు పెరిగి యువకులు ప్రాణాలు కోల్పోవటం... యాక్సిడెంట్స్ అవుతున్నాయని నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలు వాపోతున్నారు. ఈ విషయంపై తుక్కుగూడ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వీలైనంత త్వరగా రోడ్డు బాగుచేయాలని కోరారు.వెంటనే స్పందించిన ఐఒఖీ... జోనల్ కమిషనర్ సహా సంబంధిత అధికారులతో మాట్లాడారు. విద్యుత్ స్తంభాలను తొలగించిన వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులను మొదలు పెడతామని తెలిపారు. నిత్యం రద్దీగా మారిన ఆదిభట్ల–నాదర్ గుల్ ? బడంగ్ పేట రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టేందుకు కావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారు చెప్పారు.అధికారులు సమన్వయంతో కలిసి పని చేసి త్వరగా రోడ్డు విస్తరణ పూర్తి చేయాలని ఐఒఖీ కోరారు.ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట డివిజన్ నాయకులు సహా స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సిబిఐటి పరీక్షల అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

పిడిఎస్ యూ డిమాండ్

హైదరాబాద్,సిబిఐటి పరీక్షల విభాగంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి అవకతవకలకు పాల్పడిన వారిపై ఓయూ విసి ప్రొఫెసర్ కుమార్ చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు విజృంభన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద పిడిఎస్యు విజృంభణ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ మూడు నెలల క్రితం జరిగిన అవినీతి అక్రమాల నేపథ్యంలో సిబిఐటి లో ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు కొట్లాడుకోవడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్న ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఏదో ఒక కమిటీ వేసి విచారణ జరుగుతున్న నేపథ్యంలో కంట్రోలర్ శశికాంత్ ను సైతం బాధ్యతలు నుంచి తప్పించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. విచారణలో ఎటువంటి పురోగతి లేదని దీనిపై వీసీ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ భవనాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడిన నలుగురు విద్యార్థుల పేర్లను విడుదల చేయడం జరుగుతుందని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# డీ లిమిటేషన్ బిల్లుకు కాంగ్రెస్ సపోర్టా....

రేవంత్ వాదనేంటీ

హైదరాబాద్, జూలై 17, (న్యూస్ పల్స్)తెలంగాణా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మరో రెండు టెర్ములు తనదే అధికారం అని ప్రతీ సభలో చెబుతూ ఉంటారు. రాసి పెట్టుకోండి అని ఆయన అంటున్నారు. ఇక తాజాగా ఆయన ఖమ్మం సభలో అయితే మీడియాకు నంబర్ చెప్పి మరీ మాకు 2029 లో వచ్చే సీట్లు ఇవ్వే లెక్క కరెక్ట్ అని పక్కాగా చెప్పారు. మాకు 117 సీట్లు వస్తాయని ఆయన అన్నారు. తెలంగాణాలో సీట్లు 182 దాకా పెరుగుతాయని అందులో 117 ఒక్క కాంగ్రెస్ కే సొంతంగా వస్తాయని ఆయన స్పష్టం చేశారు. : ఇదిలా ఉంటే రేవంత్ రెడ్డిని ఎవరు తక్కువగా అంచనా వేసినా పప్పులో కాలేసినట్లే అని అంటున్నారు. అలాగే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేతలు లైట్ తీసుకున్నారు. దానికి గానూ ఏకంగా భారీ మూల్యం చెల్లించి గద్దె దిగాల్సి వచ్చింది. మరి ఇపుడు చూస్తే రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్నారు. ప్రభుత్వం నడుపుతున్నారు. పైగా కాంగ్రెస్ అధినాయకత్వం వద్ద ఆయనకు మంచి పేరు ఉంది. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఆయనకే ఓటు వేస్తున్నారు. దాంతో మరో రెండు సార్లు కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకుని వస్తామని రేవంత్ తన వద్ద ఉన్న అంచనాలతోనే చెబుతున్నారు: తెలంగాణాలో ప్రస్తుతం 119 సీట్లు ఉన్నాయి. అవి ఏకంగా 182 దాకా అవుతాయని రేవంత్ రెడ్డి లెక్క కడుతున్నారు. ఇలా సీట్లు మరో డెబ్బై దాకా పెరిగితే అది కాంగ్రెస్ ప్రభుత్వానికే అనుకూలిస్తుంది అని ఆయన భావిస్తున్నారు. ఎపుడూ అధికారంలో ఉండే పార్టీకే ఈ సీట్ల పెరుగుదల అడ్వాంటేజ్ గా ఉంటుంది అని అంటున్నారు. 2009 లో ఇపుడు కూడా రేవంత్ రెడ్డి అదే జరుగుతుందని భావిస్తున్నారు అంటున్నారు.ఇక రాజకీయంగా చూస్తే వ్యతిరేక ఓట్లు భారీగా వచ్చే ఎన్నికల్లో చీలిపోతాయని కూడా రేవంత్ రెడ్డి అంచనా కడుతున్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే : కలెక్టర్ చంద్రశేఖర్



శాలిగౌరారం, జూలై 17 : భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం శాలిగౌరారం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని వద్దిపాల గ్రామంలో భూ రీ సర్వే కార్యక్రమంపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల భూములు నిజమైన రైతుల పేరుమీద ఉన్నాయా లేవా అనేది ఈ సర్వేలో తేట తెల్లం కానుందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను, ఇతరుల పేరు మీద ఉన్న పట్టా మార్పిడి తదితర అంశాలపై గ్రామ సభ వేదికగా పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి, తాసీల్దార్ మాధవరావు, ఎంపీడీఓ రజిత పాల్గొన్నారు.

# వైటీపీఎస్‌లో నిరసనలపై నిషేధం.. యాజమాన్యం వైఖరిపై జేఏసీ నాయకుల ఆగ్రహం



దామరచర్ల, జూలై 17 : నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసనగా గత నెల రోజులుగా ప్లాంట్ లో ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో యాజమాన్యం ప్లాంట్ లో ఎలాంటి నిరసనలు తెలుపకుండా ఈ నెల 16వ తేదీన నిషేదాజ్ఞలు జారీ చేసింది. యాజమాన్యం తీరుపై జేఏసీ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పవర్ ప్లాంట్ స్టేజి-1, స్టేజి- 2 యాష్ కోల్ ప్లాంట్లను ప్రైవేటీకరణ చేసేందుకు గాను గత నెల 12న రూ.255 కోట్లకు టెండర్ పిలువడం జరిగింది. టెండర్ కు ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో టెండర్ గడువు ఇప్పటికీ రెండుసార్లు వాయిదా వేస్తూ గడువును పొడిగించింది. ప్లాంట్ లోని యాష్ కూల్ ప్లాంట్లను ప్రైవేటీకరణ చేస్తే కార్మికులు, ఉద్యోగులు, స్థానికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో అన్ని సంఘాల నాయకులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీలు, నిరసనలు తెలుపుతున్నారు. కాగా నిరసనలు, ఆందోళన తెలపకుండా ప్లాంట్ యాజమాన్యం నిషేదాజ్ఞలు విధించడం ఉద్యోగ హక్కులను కాలరాయడమేనని ఉద్యోగ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్లాంటు ప్రైవేటీకరణను కోసం పిలిచిన టెండర్లను రద్దు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

# కేదార్‌నాథ్‌లో విరిగిపడ్డ కొండచరియలు

కుండపోత వర్షాల కారణంగా కేదార్‌నాథ్ (పాదయాత్ర మార్గంలో గౌరీకుండ్ కు వెళ్లే దారిలో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా అధికారులు కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు.ప్రస్తుతం శిథిలాలను తొలగించే పనులు అధికారులు చేపట్టారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి, ప్రయాణ మార్గం సురక్షితమని తెలిపిన తరువాతే యాత్ర ప్రారంభమవుతుంది. పనులు పూర్తయ్యేవరకు యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని రుద్రప్రయాగ్ జిల్లా విపత్తు నిర్వహణ అధికారి రాజ్వార్ సూచించారు. అనవసర ప్రయాణాలు మానుకొని, పరిపాలన యంత్రాంగం జారీ చేసిన సూచనలను పాటించాలని కోరారు.రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినందున భక్తులు కేదార్‌నాథ్ యాత్రను కొన్ని రోజులు వాయిదా వేసుకుంటే మంచిదని తెలిపారు.



# కారుణ్య నియామకంతో ఆర్థిక భరోసా : జడ్పీ సీఈఓ బి.నాగలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 17 : విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న కారుణ్య నియామక పథకం ఆర్థిక భరోసాను కల్పిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ సీఈఓ బి.నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కారుణ్య నియామకం కింద ఇద్దరు అర్హులైన అభ్యర్థులకు కార్యాలయ సహాయకులుగా (ఆఫీస్ సబార్డినేట్లు) నియామక పత్రాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు డ్పీ సీఈఓతో పాటు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసి, నియామకం పొందిన అభ్యర్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దేవేందర్, సంఘ సభ్యుడు విజయ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాగనూర్ 'ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ'పై ప్రజల ఆగ్రహం

మాగనూర్: మండల కేంద్రంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల తీరుపై మాగనూరు, కృష్ణా ఉమ్మడి మండలాల వినియోగదారులు, వివిధ గ్రామాల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంట గ్యాస్ సిలిండర్ సకాలంలో అందక సామాన్య ప్రజలు ఆందోళన చెందుతుంటే, గ్యాస్ ఏజెన్సీ మాత్రం సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ అక్రమంగా సొమ్ము చేసుకుంటుదని వారు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.సాధారణ వినియోగదారులకు 'స్టాక్ లేదు' అని చెబుతున్న ఏజెన్సీ నిర్వాహకులు, గురువారం రాత్రి గ్యాస్ సిలిండర్లను గుట్టుచప్పుడు కాకుండా మక్తల్, ఇతరులకు అక్రమంగా తరలించి, అధిక ధరలకు అమ్ముకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల నుంచి వచ్చే లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ కోసం ఫోన్ చేస్తే ఏజెన్సీ సిబ్బంది, ఆఫీస్ నిర్వాహకులు స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆఫీస్‌కు వెళ్లి అడిగితే కళ్లముందే స్టాక్ కనిపిస్తున్నా, లేదంటూ అబద్ధాలు చెబుతూ రోజులు తరబడి తిప్పించుకుంటున్నారని వావారు వాపోయారు.వినియోగదారులను తిప్పించుకుంటున్నారే తప్ప సిలిండర్లు ఇవ్వడం లేదని లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేశారు. ఈ గ్యాస్ ఏజెన్సీ వచ్చినప్పటి నుంచి తిప్పలు తప్పడం లేదని, డబ్బులు కట్టినా గ్యాస్ ఇవ్వడం లేదని వారు మండిపడ్డారు. ఈ ఏజెన్సీ సర్వీసు, నిర్లక్ష్యపు సమాధానాలకు విసిగిపోయిన పలువురు వినియోగదారులు ఇప్పటికే తమ గ్యాస్ కనెక్షన్లను ఇతర కంపెనీ ఏజెన్సీలకు మార్చుకుంటున్నారు.నిరుపేదలు, గ్రామీణ లబ్ధిదారుల హక్కులను కాలరాస్తూ గ్యాస్ సిలిండర్లను దొంగదారిలో బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న మాగనూర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారులకు సకాలంలో గ్యాస్ అందేలా చూడాలని మండల ప్రజలు కోరారు.



# బాలిస్టిక్ క్షిపణులతో దాడి.. అమెరికా యుద్ధ విమానాలు ధ్వంసం: ఐఆర్జీసీ

టెహ్రాన్: ఇరాన్ భారీ దాడి చేసింది. అమెరికాకు చెందిన మిలిటరీ విమానాలను ధ్వంసం చేసింది. జోర్డాన్‌లో ఉన్న అమెరికా బేస్‌పై అటాక్ జరిగింది. బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ దాడి చేసినట్లు ఐఆర్జీసీ ప్రకటించింది. గత రాత్రి జరిగిన దాడులకు ప్రతీకారంగా అమెరికా స్థావరాలపై ఇరాన్ విరుచుకుపడినట్లు తెలుస్తోంది. ఆ దాడుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్‌కు చెందిన సుమారు మూడు క్షిపణులను కూల్చినట్లు జోర్డాన్ మిలిటరీ వెల్లడించింది. ఇవాళ జరిగిన దాడి గురించి ఇరాన్స్ రెవల్యూషనరీ గార్డ్స్ ఓ ప్రకటన చేసింది. అమెరికా వైమానిక దళానికి చెందిన అనేక రీఫ్యూయలింగ్ విమానాలు, యుద్ధ విమానాలను ధ్వంసం చేసినట్లు ఐఆర్జీసీ తెలిపింది. సిరియాలో ఉన్న అల్ తానఫ్ అమెరికా స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ సెంటర్‌ను కూడా అటాక్ చేసినట్లు ఐఆర్జీసీ ప్రకటించింది.వరుసగా ఆరో రోజు గురువారం రాత్రి అమెరికా వైమానిక దాడులు చేసింది. ఇరాన్ మౌళిక సదుపాయాలను టార్గెట్ చేసింది. ఆ దేశంలో ఉన్న అనేక బ్రిడ్జీలను నేలమట్టం చేసింది. అయితే ఈ దశలో ఇరాన్ తీవ్ర హెచ్చరిక చేసింది. ఒకవేళ దాడులు ఉధృతం అయితే, అప్పుడు యావత్ పశ్చిమాసియా ప్రాంతం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇరాన్ తన హెచ్చరికలో పేర్కొన్నది. హర్మోజ్‌గన్ ప్రావిన్సులో జరిగిన దాడుల్లో అయిదు బ్రిడ్జీలను అమెరికా విమాన సిబ్బంది పేల్చేసింది. కీలకమైన బందర్ అబ్బాస్ పోర్టు నగరానికి లింకున్న బ్రిడ్జీలను కూల్చివేసినట్లు తెలుస్తోంది.బహ్రెయిన్‌లోని సాకిర్ ఎయిర్‌బేస్‌లో ఉన్న అమెరికా హెలికాప్టర్లు, రికనయిసెన్స్ విమానాలను ధ్వంసం చేసినట్లు ఇరాన్ చెబుతోంది. మరోవైపు అలారం సైరన్లు మోగించినట్లు బహ్రెయిన్ మంత్రి పేర్కొన్నారు. ప్రజలు సంయమనంతో ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని చెప్పారు. కానీ ఎయిర్‌బేస్ మీద అటాక్ జరిగినట్లు అమెరికా, బహ్రెయిన్ అధికారులు ఇంకా కన్ఫర్మ్ చేయలేదు.




# ఢిల్లీ ఐఆర్ఎస్ అధికారి కుమార్తె హత్య కేసు.. 973 పేజీల ఛార్జిషీట్ దాఖలు



దేశ రాజధాని ఢిల్లీలో సంచలనం సృష్టించిన ఐఆర్ఎస్ ఆఫీసర్ కుమార్తె హత్యాచారం కేసులో కీలక ముందడుగు పడింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న పనిమనిషి రాహుల్ మీనాపై ఢిల్లీ పోలీసులు.. 973 పేజీల ఛార్జిషీట్‌ను స్థానిక కోర్టులో దాఖలు చేశారు.దర్యాప్తులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఆర్థిక అవకతవకల ఆరోపణల నేపథ్యంలో రాహుల్ మీనాను గత ఫిబ్రవరిలో తొలగించారు ఐఆర్ఎస్ ఆఫీసర్. ఆ ఇంటి సంబంధిత ఎక్స్‌ట్రా తాళం చెవి గురించిన సమాచారం ముందే తెలిసిన రాహుల్.. ఏప్రిల్ 22 తెల్లవారుజామున దాని సాయంతో ఇంట్లోకి చొరబడ్డాడు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న బాధితురాలిని డబ్బు డిమాండ్ చేశాడు. ఆమె నిరాకరించడంతో ఆమెపై లైంగిక దాడికి పాల్పడి, ఆ తర్వాత మొబైల్ ఛార్జర్ కేబుల్‌ను గొంతుకు బిగించి హతమార్చాడని పోలీసులు ఆరోపించారు. అనంతరం ఇంట్లో ఉన్న సుమారు రూ.2.5 లక్షల నగదు తీసుకుని, బాధితురాలి సోదరుడి దుస్తులు ధరించి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు పేర్కొన్నారు.కాగా.. ఐఐటీ పట్టభద్రురాలైన బాధితురాలు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతూ ఇంట్లోనే ఉంటున్నారు. ఆ రోజు ఉదయం జిమ్‌కు వెళ్లి తిరిగొచ్చిన తల్లిదండ్రులు.. తమ కూతురు అపస్మారక స్థితిలో పడిఉండటాన్ని చూసి షాక్ అయ్యారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల సాయంతో రాహుల్‌ను నిందితుడిగా తేల్చారు. అలాగే బాధితురాలి నుంచి సేకరించిన నమూనాలతో నిందితుడి డీఎన్ఏ కూడా సరిపోలినట్లు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో సంఘటనల క్రమాన్ని నిరూపించేందుకు మొత్తం 82 మంది సాక్షులను జాబితాలో చేర్చారు పోలీసులు.నిందితుడికి ఆన్‌లైన్ గేమింగ్, జూదం వంటి అలవాట్లు ఉన్నాయని.. ఆ కారణంగా రూ.5 - 7 లక్షల వరకు అప్పులున్నట్టు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. తాను డబ్బులడిగేందుకే ఇంటికి వెళ్లానని, ఆ తర్వాత పరిస్థితులు అదుపుతప్పాయని నిందితుడు చెప్పినట్లు పోలీసులు వివరించారు. ఈ కేసులో సమర్పించిన శాస్త్రీయ ఆధారాలు, ఫోరెన్సిక్ నివేదికలు, సీసీటీవీ దృశ్యాలు, సాక్షుల వాంగ్మూలాలు విచారణలో కీలకంగా మారనున్నాయి.

# మీ పేరు ముందు డాక్టర్‌ను తొలగించండి: సుప్రీం కోర్టు

ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో అత్యాచారానికి గురైన నాలుగేళ్ల చిన్నారి కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యాచారానికి గురైన ఆ చిన్నారికి సరైన వైద్యం అందిచకపోవడంతో మృతి చెందడంతో సదరు వైద్యులపై సుప్రీంకోర్టు మండిపడింది. సరిగ్గా విధులు నిర్వహించనప్పుడు పేరుకు ముందు డాక్టర్ అనే పదాన్ని రాసుకునే హక్కు ఆ వైద్యులకు లేదని వ్యాఖ్యానించింది.ఆ పసిపాప విషయంలో మానవత్వం చూపించి ఉంటే.. సరైన వైద్య సదుపాయాలు లేనప్పుడు ఆ బిడ్డను మరో ఆస్పత్రికి పంపేవారని సుప్రీంకోర్టు పేర్కొంది. బాధితురాలి కుటుంబం పేదది కావడం, వైద్య ఖర్చులు భరించలేకపోవడం వల్లే ఆ చిన్నారి ప్రాణాలను నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టిన రైలు.. ఇద్దరు విద్యార్థులతో సహా ముగ్గురు మృతి



కోల్‌కతా: రైల్వే క్రాసింగ్ వద్ద గేటు వేయకపోవడంతో స్కూల్ వ్యాన్ పట్టాలు దాటేందుకు ప్రయత్నించింది. ఇంతలో వేగంగా వచ్చిన రైలు దానిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులతో సహా ముగ్గురు మరణించారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో కర్ణ సుబర్ణ రైల్వే స్టేషన్ సమీపంలోని లెవల్ క్రాసింగ్ వద్ద గోవిందాపూర్ రైల్ గేటు తెరిచి ఉన్నది. 10 మంది పిల్లలతో వెళ్తున్న బెర్హంపూర్‌లోని స్కూల్ వ్యాన్ రైలు పట్టాలను దాటేందుకు ప్రయత్నించింది. ఇంతలో వేగంగా వచ్చిన లోకల్ రైలు దానిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు స్కూలు పిల్లలు, సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి మరణించారు.కాగా, ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానికులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన విద్యార్థులను తొలుత సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న ముగ్గురు పిల్లలు, డ్రైవర్‌ను ముర్షిదాబాద్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని ఐసీయూలో చేర్చారు. ఆ తర్వాత గాయపడిన మిగిలిన విద్యార్థులను కూడా ఇక్కడకు తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు రైల్వే, గేట్‌కీపర్ నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం మత్తులో ఉన్న గేట్‌కీపర్ రైలు వచ్చే సమయంలో రైల్వే గేట్ వేయలేదని ఆరోపించారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు కోసం పది మంది సభ్యుల బృందాన్ని రైల్వే అధికారులు సంఘటనా స్థలానికి పంపారు. రైల్వే, స్థానిక పోలీసులు కూడా ఈ సంఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదం కారణంగా తూర్పు రైల్వే హౌరా డివిజన్‌లోని అజీమ్‌గంజ్-కట్వా సెక్షన్‌లో రైళ్ల రాకపోకలు, సేవలకు అంతరాయం ఏర్పడిందని రైల్వే అధికారి తెలిపారు.

# 'పిచ్ బ్లాక్' సైనిక విన్యాసాలకు.. ఐఏఎఫ్ రఫేల్ యుద్ధ విమానాలు



న్యూఢిల్లీ: భారతీయ వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానాలు.. తొలిసారి విదేశీ సైనిక విన్యాసాల్లో పాల్గొంటున్నాయి. ఐఏఎఫ్‌కు చెందిన నాలుగు రఫేల్ విమానాలు.. ఇవాళ ఆస్ట్రేలియా చేరుకున్నాయి. అక్కడ జరిగే పిచ్ బ్లాక్ సైనిక విన్యాసాల్లో ఆ యుద్ధ విమానాలు తమ సత్తాను ప్రదర్శించనున్నాయి. సుమారు 19 దేశాలకు చెందిన యుద్ధ విమానాలు ఆ విన్యాసాల్లో ప్రాతినిధ్యం వహించనున్నాయి. పిచ్ బ్లాక్ పేరుతో సాగే సైనిక విన్యాసాల్లో మొత్తం 100 యుద్ధ విమానాలు పాల్గొంటాయి. సుమారు 2500 మంది సిబ్బంది ఆ విన్యాసాలకు హాజరుకానున్నారు. జూలై 20 నుంచి ఆగస్టు 7వ తేదీ వరకు ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తారు. వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు వైమానిక యుద్ధ క్షేత్రాల్లో తమ సామర్థ్యాలను ఆయా దేశాలు పరీక్షించుకోనున్నాయి. మిత్ర దేశాల వైమానిక దళాలతో కలిసి ఐఏఎఫ్ విన్యాసాల్లో పాల్గొననున్నట్లు భారతీయ వైమానిక దళం తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నది.డార్విన్‌లోని రాయల్ ఆస్ట్రేలియన్ ఎయిర్ ఫోర్స్ బేస్‌కు రఫేల్ యుద్ధ విమానాలు చేరుకున్నాయి. హిందూ మహాసముద్రం, తీమోర్ సముద్రం మీదుగా ఆ విమానాలు వెళ్లాయి. రఫేల్ యుద్ధ విమానాలకు తోడుగా ఐఎల్-78 మిడ్‌ఎయిర్ రీఫ్యూయల్లర్స్, సీ-17 స్ట్రాటజిక్ హెవీలిఫ్టర్ విమానాలు కూడా వెళ్లాయి. ఈ యుద్ధ విమానాలతో పాటు సుమారు 120 మంది ఐఏఎఫ్ సిబ్బంది ఆస్ట్రేలియా చేరుకున్నారు. యుద్ధ విన్యాసాల్లో ఐఏఎఫ్‌కు చెందిన రఫేల్ విమానాలు పాల్గొనడం ఇదే మొదటిసారి. గతంలో ద్వైపాక్షిక విన్యాసాల్లో కేవలం సుఖోయ్, సీ-17, సీ130 విమానాలు మాత్రమే పాల్గొనేవి. అమెరికాకు చెందిన ఎఫ్-35 లైటనింగ్, ఎఫ్-ఏ 18 సూపర్ హార్నెట్, ఈఎఫ్-2000 టైఫూన్, ఎఫ్-16 ఫైటింగ్ ఫాల్కన్ కూడా షోలో పాల్గొనున్నాయి.పిచ్ బ్లాక్ సైనిక విన్యాసాలను 1981 నుంచి నిర్వహిస్తున్నారు. 1983 నుంచి అమెరికా ఆ ఈవెంట్‌లో పాల్గొంటోంది. 1990 నుంచి సింగపూర్ ఆ ఈవెంట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం 20 దేశాలు ఈ ఈవెంట్‌లో తమ సైనిక సత్తా ప్రదర్శించనున్నాయి.

# ముత్తూట్ కార్యాయలంలో బాధితుల అందోళన

హైదరాబాద్,కేపి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో ముత్తూట్ ఫిన్ కార్ప్ గోల్డ్ లోన్ సంస్థలో మేనేజర్ ప్రియాంక చేసిన మోసంలో తో నేడు బాధితులు మరోసారి కార్యాలయంలో ఆందోళన చేపట్టారు. తాము గోల్డ్ లోన్ లో పెట్టిన బంగారాన్ని మేనేజర్ ప్రియాంక తన స్వలాభానికి వాడుకొని డబ్బులు తీసుకుందని వెంటనే తమ బంగారాన్ని తమకు అందజేయాలని డిమాండ్ చేశారు. సుమారు 60 మంది బాధితులు తన వలన ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. ఓవైపు పోలీసులు మరోవైపు బ్రాంచ్ సిబ్బంది ఎటువంటి సమాధానం చెప్పడం లేదని తాము వాపోయారు. అదే విధంగా స్వర్ణ వర్షం అనే స్కీం ద్వారా కూడా మోసాలు జరిగాయని అన్నారు దానిపైన కూడా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# పాదయాత్రలకు నేతలు..

హైదరాబాద్, జూలై 17, (న్యూస్ పల్స్)మరో ఏడాది తర్వాత తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పాదయాత్రల సందడి మొదలుకానుంది. ఎన్నికలకు ముందు ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రధాన పార్టీలు మరోసారి పాదయాత్రలను ప్రధాన రాజకీయ ఆయుధంగా ఎంచుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు రెండేళ్ల ముందు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపడతానని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు తెలంగాణలో వచ్చే ఏడాది రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు.దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష ప్రధాన పార్టీలు ప్రజలతో నేరుగా మమేకమయ్యే వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టమవుతోంది. రానున్న ఎన్నికల రాజకీయాల్లో ఈ పాదయాత్రలు కీలక పాత్ర పోషించే అవకాశాలు కనిపిస్తున్నాయి.జగన్‌కు పాదయాత్ర కొత్త కాదు. 2019 ఎన్నికలకు ముందు 2017 నవంబర్‌లో ప్రారంభించిన 'ప్రజా సంకల్ప యాత్ర'ను 2019 జనవరిలో ముగించారు. 341 రోజుల పాటు సాగిన ఈ యాత్రలో ఆయన 3,648 కిలోమీటర్లకు పైగా నడిచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలుసుకున్నారు. ఆ పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. అయితే 2024 ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు.మరోవైపు కేటీఆర్ కు ఇది తొలి పాదయాత్ర కానుంది. ఇప్పటివరకు ఆయన రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్ష పాత్రను మరింత బలోపేతం చేయడంతో పాటు బీఆర్ఎస్‌ను క్షేత్రస్థాయిలో పునర్వ్యవస్థీకరించేందుకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడం, రానున్న ఎన్నికలకు సంస్థాగతంగా సిద్ధమవడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా భావిస్తున్నారు. ప్రజల స్పందనను బట్టి ఈ యాత్రలు రానున్న ఎన్నికల రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# డిలిమిటేషన్ బిల్లు ..గులాబీలో అయోమయం

హైదరాబాద్, జూలై 17, (న్యూస్ పల్స్)భారతీయ జనతా పార్టీ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తూ ఉంటుంది భారత రాష్ట్ర సమితి. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం మీద ఇష్టానుసారంగా మాట్లాడేవారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని.. హోం శాఖ మంత్రి అమిత్ షా ను తీవ్రస్థాయిలో విమర్శించేవారు. ఒక దశలో తన సొంత పత్రికలో ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయించేవారు. అయితే ఇప్పుడు సీన్ మారినట్టు కనిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ విషయంలో భారత రాష్ట్ర సమితి వైఖరి మారిపోయినట్టు కనిపిస్తోంది.ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన పార్లమెంటు నియోజకవర్గం ప్రక్రియపై రాజకీయ పార్టీలు వాటి లక్ష్యాలకు అనుగుణంగా స్పందిస్తున్నాయి. అయితే ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి ఒకరకంగా ట్విస్ట్ ఇచ్చింది. కెసిఆర్ సూచనల మేరకు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అత్యంత వ్యూహాత్మకంగా ఒక ప్రకటన చేశారు. డీ లిమిటేషన్ బిల్ మీద ఇప్పటివరకు కెసిఆర్ ప్రతికూలమైన స్వరాన్ని వినిపించారు. ఇప్పుడు ఒకసారిగా గొంతు సవరించుకున్నారు. తన కుమారుడు కేటీఆర్ ద్వారా డీలిమిటేషన్ బిల్లుకు పార్టీ తరఫునుంచి జై కొడుతున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య వాటా తగ్గకుండా ఉండాలని.. అప్పుడే సపోర్ట్ చేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్లో 24% వాటా ఉంది. దీనిని వచ్చే రోజుల్లో కూడా అదే విధంగా కొనసాగించాలి. ఇది డిమాండ్ ను కేటీఆర్ మళ్లీ తెరపైకి తీసుకొచ్చారు.జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఉంటే దక్షిణాది రాష్ట్రాలకు విపరీతంగా అన్యాయం జరుగుతుందని గతంలో కేసీఆర్ అనేవారు. ఇప్పుడు అదే మాటను కేటీఆర్ కూడా అంటున్నారు. అంతేకాదు దక్షిణాది రాష్ట్రాలు పకడ్బందీగా అభివృద్ధి చెందుతున్నాయని.. అటువంటి రాష్ట్రాల మీద కేంద్రం డి లిమిటేషన్ పేరుతో కత్తి దూయకూడదని కేటీఆర్ చెబుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలిగితే తాము తీవ్రంగా స్పందిస్తామని కేటీఆర్ హెచ్చరించారు.పార్లమెంట్లో ప్రస్తుతం 543 స్థానాలు ఉన్నాయి. ఈ ప్రకారం సౌత్ స్టేట్స్ మొత్తం కలిపి 24 శాతం బాట కలిగి ఉన్నాయి. వచ్చే రోజుల్లో సీట్ల సంఖ్య యావ శాతం ఫార్ములా ప్రకారం పెరిగిపోతే.. అప్పుడు దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గదు. కేటీఆర్ అంటున్నట్టుగానే 24 శాతం వాటా ఉంటుంది. అలాంటప్పుడు కేటీఆర్ హెచ్చరించడంలో అర్థం ఏముంది. దక్షిణ ప్రాంతానికి చెందిన ప్రజల ప్రయోజనాలను కాపాడే ఫార్ములాను బిల్లులో చేర్చాలని కేటీఆర్ అంటున్నారు. ఈ ప్రకారం చూసుకుంటే డిలిమిటేషన్ బిల్లు కు గులాబీ పార్టీకి ఎటువంటి అభ్యంతరం లేదు . మరి ఇన్ని రోజులపాటు డీ లిమిటేషన్ బిల్లు మీద వ్యతిరేక వార్తలు రాసిన భారత రాష్ట్ర సమితి కరపత్రిక నమస్తే తెలంగాణ పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకుంటే. . అత్యంత బాధగా ఉంటుంది. పాపం..కేటీఆర్ కు తత్వం తెలిసొచ్చిందా

రాజకీయాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరాజయంపై ఆయన మొదటిసారి అత్యంత పారదర్శకంగా.. ఆత్మపరిశీలనాత్మకంగా స్పందించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఎంపీ వద్దిరాజు నివాసంలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. ఓటమికి గల కారణాలను ముక్కుసూటిగా అంగీకరించారు. "మా కళ్లు నెత్తికెక్కాయి కాబట్టే మూడోసారి అధికారంలోకి రాలేకపోయాం. ఈ ఓటమిలో 100 శాతం మా తప్పులే ఉన్నాయి. ప్రజల తీర్పును గౌరవిస్తూనే.. మా లోపాలను తప్పకుండా సరిదిద్దుకుంటాం" అని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ 1.8 శాతం ఓట్ల వ్యత్యాసం గత ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలు బలంగా నమ్మారని కేటీఆర్ పేర్కొన్నారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఇతరులకు కూడా ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లు భావించారని ఆయన అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ కేవలం 1.8% ఓట్ల తేడాతో అంటే దాదాపు నాలుగు లక్షల ఓట్ల వ్యత్యాసంతోనే అధికారాన్ని కోల్పోయిందని గుర్తు చేశారు. అయితే 2018 ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి బీఆర్ఎస్ ఓటు బ్యాంకు దాదాపు 10% తగ్గడం వాస్తవమేనని ఆయన అంగీకరించారు.కాంగ్రెస్, బీజేపీలపై విమర్శల బాణాలు రాబోయే రోజుల్లో తెలంగాణలో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉంటుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాధికారం కోసం తహతహలాడుతున్న బీజేపీకి ఇక్కడ కనీసం సీఎం అభ్యర్థి లేరని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తరహా ఫలితాలే పునరావృతమవుతాయని.. బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవని జోస్యం చెప్పారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవీకాలం చివరి ఆరు నెలల్లో ఏదో మ్యాజిక్ చేసి మళ్లీ అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారు. కానీ, ప్రజలు కాంగ్రెస్ మార్కు మోసపూరిత ప్రయత్నాలను అస్సలు నమ్మరు." అని కేటీఆర్ అన్నారు. మెట్రో విస్తరణ, డీలిమిటేషన్ అంశాలపై స్పష్టత హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనే రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో పనుల టెండర్లు పూర్తి చేసి, ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించామని తెలిపారు. 24 నెలల్లో పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు టెండర్లను కాంగ్రెస్ రాగానే రద్దు చేసిందని, ఇప్పుడు 28 నెలల తర్వాత మళ్లీ కొత్తగా ప్రకటిస్తూ డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు. పార్టీనే సుప్రీం గతకొద్ది రోజులుగా 'టీఆర్ఎస్' పేరుతో కొత్త పార్టీ రిజిస్ట్రేషన్ అవుతుందనే ప్రచారంపై కేటీఆర్ స్పందించారు. ఎవరైనా ఆ పేరును తిరిగి వాడాలని చూస్తే బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఖచ్చితంగా అభ్యంతరం వ్యక్తం చేస్తారని, ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా "తాను అయినా, మరెవరైనా సరే.. పార్టీ కంటే పెద్దవాళ్లు కాదు. పార్టీనే సుప్రీం'' అని కేటీఆర్ కేడర్‌కు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. మొత్తానికి కేటీఆర్ చేసిన ఈ ఆత్మపరిశీలన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త చర్చకు దారితీశాయి. తప్పులను ఒప్పుకుంటూనే భవిష్యత్తులో కాంగ్రెస్‌పై పోరాటానికి పార్టీని సమాయత్తం చేసే వ్యూహంతో కేటీఆర్ ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# అమ్మాయిల లోదుస్తులు రాత్రులు మాయం..

## డిటెక్టివ్ గా మారిన గాళ్స్...

బెంగళూరు, జూలై 17, (న్యూస్ పల్స్)దేశ ఐటీ రాజధాని బెంగళూరులో విచిత్ర దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. బయట ఆరబెట్టిన మహిళల లోదుస్తులను దొంగతనం చేసిన వ్యక్తి సీసీటీవీకి చిక్కాడు. టెర్రస్‌పై ఉతికి ఆరబెట్టిన లోదుస్తులు రాత్రిపూట మాయం కావడం.. మర్నాడు ఉదయం మళ్లీ ప్రత్యక్షం కావడంతో ఇద్దరు మహిళలు రహస్యంగా సీసీటీవీ కెమెరాను అమర్చడంతో దొంగ దొరికిపోయాడు. దీంతో అసోంకి చెందిన డెలివరీ బాయ్ 23 ఏళ్ల అబ్దుల్ హుస్సేన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెంగళూరు ఇందిరా నగర్‌లోని హోయసల నగర్‌లో ఈ వింత ఘటన వెలుగులోకి వచ్చింది.దాదాపు రెండు నెలలుగా యువతులు ఉతికి ఆరబెడుతున్న తమ లోదుస్తులు రాత్రిపూట అదృశ్యమవడం.. అంతకంటే విచిత్రమైన విషయం ఏమిటంటే, పోయిన బట్టలు మర్నాడే అదేచోట తిరిగి ప్రత్యక్షమవడం.. వాటి స్థానంలో ఒక కొత్తవి మాయకావడం... ఇలా కొద్ది రోజులుగా జరుగుతోంది. దీంతో టెర్రస్‌పైకి ఎవరు వస్తున్నారో తెలుసుకోవాలని ఆ మహిళలు నిర్ణయించుకుని.. రహస్యంగా సీసీటీవీ కెమెరాను అక్కడ అమర్చారు. జులై 2వ తేదీ తెల్లవారుజామున సుమారు 3 గంటలకు నిందితుడు టెర్రస్‌పైకి ప్రవేశిస్తుండగా అందులో రికార్డ్ అయింది. నిందితుడు ఇంతకుముందు తీసుకున్న అండర్ గార్మెంట్స్ తిరిగి అక్కడ పెట్టి, కొత్త బట్టలు వేసుకుని వెళ్లిపోవడం అందులో కనిపిస్తుంది.అక్కడ నుంచి వెళ్లిపోయే ముందు ఆ బట్టలతో అతడు అసభ్యకరమైన లైంగిక చర్యలకు పాల్పడటం కూడా రికార్డయ్యింది. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు నిందితుడు హుస్సేన్‌ను గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడి మానసిక పరిస్థితి గురించి సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. అతడికి మానసిక విపరీత కోరికలు ఉన్నాయని, మహిళల మాదిరిగానే ప్రవర్తిస్తాడని అన్నారు. గతంలోనూ ఈ తరహా ఘటనలు జరిగాయని, ఇలాంటి మరిన్ని ఉన్నాయేమోనని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన చెప్పారు.నిందితుడు ఇంటి బయట ఆరబెడుతున్న మహిళల లోదుస్తులను దొంగిలించి, రాత్రంతా వాటిని ధరించి, మర్నాడు ఉదయం వాటిని తిరిగి తీసుకొచ్చి, కొత్తవాటిని దొంగిలిస్తుంటాడని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలోని ఇతర ఇళ్లలో కూడా ఇలాంటి దొంగతనాలకు పాల్పడ్డాడా? అనే కోణంలో దర్యాప్తు సాగుతోందని ఆ అధికారి వెల్లడించారు.

# వివాదంలో ఆర్ ఎస్ ప్రవీణ్...

అదిలాబాద్, జూలై 17, (న్యూస్ పల్స్)కొద్దిరోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద.. తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకుడు.. మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ముఖ్యంగా గురుకులాల విషయంలో ప్రవీణ్ తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. వేలకోట్ల కుంభకోణం జరిగిందని.. ఇదంతా రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్ర అని ప్రవీణ్ కుమార్ మండిపడుతున్నారు. రోజుల వ్యవధిలోనే అనేకసార్లు విలేకరుల సమావేశం నిర్వహించి.. ముఖ్యమంత్రిని తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ పార్టీ నుంచి కాకుండా భారతీయ జనతా పార్టీ నుంచి కౌంటర్ వచ్చేసింది. భారతీయ జనతా పార్టీ నాయకుడు గువ్వల బాలరాజు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు.. గురుకులాల నిర్వహణ.. నిధుల ఖర్చు ఇటువంటి వాటిపై గువ్వల బాలరాజు కీలకమైన ఆధారాలు బయటపెట్టారు. 2013 నుంచి 2021 మధ్యకాలంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల విద్యాలయాల కార్యదర్శిగా పనిచేసినప్పుడు భారీగా అక్రమాలు జరిగాయని.. దాదాపు పదివేల కోట్ల వరకు ప్రజదనం పక్కదారి పట్టిందని గువ్వల బాలరాజు ఆరోపించారు. ఈ మేరకు తాను ముఖ్యమంత్రికి ఒక లెటర్ రాశారు. టెండర్ ప్రక్రియలు మొత్తం పక్కన పెట్టి.. నిధులను సంతానికి మళ్ళించుకున్నారని బాలరాజు ఆరోపించారు. దీనిపై సమగ్రమైన విచారణ సాగించాలని ఆయన డిమాండ్ చేశారు.కేవలం ప్రవీణ్ కుమార్ ను మాత్రమే కాకుండా.. నాటి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును కూడా బాలరాజు న్యాయపరంగా లక్ష్యంగా చేసుకున్నారు. నాడు జరిగిన అక్రమాలకు కేసీఆర్ మద్దతు ఉందని.. ఆయన సపోర్టుతోనే ఇవన్నీ జరిగాయని బాలరాజు ఆరోపించారు. ఐపీఎస్ కేడర్ స్థాయి అధికారులు నిర్వహించాల్సిన గురుకుల సెక్రటరీ విధులను ఐపీఎస్ అధికారి ప్రవీణ్ కుమార్ కు ఏకంగా 10 సంవత్సరాల పాటు అప్పగించడం వెనక ఉన్న నిజాలు ఏంటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా ప్రవీణ్ సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు బాలరాజు ముఖ్యమంత్రికి రాసిన లేఖ.. చేసిన విమర్శలపై ప్రవీణ్ కుమార్ కూడా ఆదే స్థాయిలో స్పందించారు. ఇదంతా అబద్ధమని అన్నారు. కేవలం ఎనిమిది వందల కోట్ల వార్షిక బడ్జెట్ ఉన్న గురుకులాలలో వేల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రవీణ్ ప్రశ్నించారు.. బడ్జెట్ పరిమితులను దృష్టిలో పెట్టుకొని ఆరోపణలు చేయాలని బాలరాజుకు చూపించారు. బాలరాజు చేసిన ఆరోపణల వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.

# రిజర్వుడ్ స్థానాలపై కమలం గురి

హైదరాబాద్, జూలై 17, (న్యూస్ పల్స్)రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో ఎలాగైనా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని బీజేపీ సరికొత్త రాజకీయ వ్యూహానికి తెరలేపింది. ఎస్సీ మోర్చా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. తెలంగాణలో అధికార పీఠాన్ని దక్కించుకోవాలంటే ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాల్లో గెలుపే అత్యంత కీలకమని, ఆ స్థానాలను టార్గెట్ చేస్తూనే పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో దళిత ఓటర్లు అత్యంత నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న స్థానాల ప్రకారం చూస్తే, మొత్తం 119 అసెంబ్లీ స్థానాల్లో 19 స్థానాలు షెడ్యూల్డ్ కులాలకు రిజర్వ్ చేయబడ్డాయి. అలాగే మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో 3 స్థానాలు ఎస్సీలకు రిజర్వ్ అయి ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఇవి డబుల్ అయ్యే అవకాశం ఉంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రిజర్వుడ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకపక్షంగా 14 స్థానాలను గెలుచుకోగా? బీజేపీ మాత్రం ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. అందుకే, ఈసారి ఆ పొరపాట్లను సరిదిద్దుకుని, క్షేత్రస్థాయి నుంచి పక్కా ప్లాన్‌తో వెళ్లాలని కమలదళం భావిస్తోంది.ఎస్సీ స్థానాలపై బీజేపీ కన్నేయడానికి అనేక కారణాలున్నాయి. రాష్ట్రంలో దాదాపు ప్రతీ నియోజకవర్గంలోనూ దళిత ఓటర్లు గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నారు. ఈ వర్గాన్ని తమ వైపు తిప్పుకోకుండా తెలంగాణలో అధికారం సాధించడం అసాధ్యమని బీజేపీ అగ్రనాయకత్వం గుర్తించింది. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది, రిజర్వేషన్లను రద్దు చేస్తుంది.. అంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టడం బీజేపీ ప్రధాన ఉద్దేశం. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారానే అక్కడ దళితులకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు లభించాయని, రిజర్వేషన్లను కాపాడిన హిస్టరీ కేవలం బీజేపీదేనని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తోంది.ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన మూసీ సుందరీకరణ ప్రాజెక్టు వల్ల పేద దళిత బస్తీల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, వారికి సరైన పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందనే విమర్శను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారనే భావనను కలిగించడం ద్వారా కాంగ్రెస్ మైలేజ్‌ను తగ్గించవచ్చునేది కమలనాథుల వ్యూహం.రాబోయే రోజుల్లో ఎస్సీ నియోజకవర్గాల్లో జెండా ఎగరేయడానికి బీజేపీ ఒక పక్కా రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. బూత్ స్థాయి నుంచి ఎస్సీ మోర్చా కార్యకర్తలను యాక్టివ్ చేయడం, ప్రతీ దళిత వాడలోనూ స్థానిక సమస్యలపై పోరాటాలు చేయడం ఇందులో భాగం. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత సంక్షేమ పథకాలు (ముద్రా లోన్లు, స్టాండప్ ఇండియా, పీఎం ఆవాస్ యోజన వంటివి) లబ్ధిదారుల ఇళ్లకు చేరేలా డోర్-టు-డోర్ క్యాంపెయిన్ నిర్వహించేందుకు పార్టీ సిద్ధమవుతోంది. దేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ వంటి దళిత, గిరిజన వర్గాలకు అత్యున్నత పదవులు కల్పించిన ఘనత బీజేపీదేనని చాటిచెప్పడం ద్వారా దళితులలో నమ్మకాన్ని పెంచాలని భావిస్తోంది.మొత్తానికి, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈసారి ఎస్సీ స్థానాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన బీజేపీ.. తెలంగాణలో తన పొలిటికల్ మైలేజ్‌ను పెంచుకోవడానికి గట్టిగానే ప్లాన్ చేస్తోంది. రాబోయే రోజుల్లో ఈ వ్యూహాలు ఎంతవరకు వర్కవుట్ అవుతాయో చూడాలి




# పురుషులను గౌరవించడం మన సంప్రదాయం'..

## ఫ్రీ బస్ వేళ ఆర్టీసీ బస్సులో ఇంట్రెస్టింగ్ బోర్డు

నల్గొండ, జూలై 17, (న్యూస్ పల్స్)ఆర్టీసీ బస్సులో 'పురుషులను గౌరవించడం మన సంప్రదాయం' అని రాసి ఉన్నట్లు కనిపించే ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో సూర్యాపేట రూట్ బస్సులో తీసిందిగా ప్రచారం జరుగుతుండగా.. దీనిపై నెటిజన్లు సరదాగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అయితే ఈ బోర్డు నిజమైనదా లేదా ఏఐ, డిజిటల్ ఎడిటింగ్‌తో రూపొందించారా అనే విషయంపై స్పష్టత లేదు. తెలంగాణ ఆర్టీసీ కూడా ఇప్పటివరకు దీనిపై అధికారికంగా స్పందించలేదు.తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సులు, ప్రయాణాలకు సంబంధించిన పోస్టులు, మహిళల కొట్లాటలు సోషల్ మీడియాలో తరచూ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా ఓ ఆర్టీసీ బస్సులో కనిపించిన బోర్డు నెట్టింట పెద్ద చర్చకు దారితీసింది. సాధారణంగా బస్సుల్లో కనిపించే 'స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం' అనే సందేశానికి బదులుగా ' పురుషులను గౌరవించడం మన సంప్రదాయం ' అని రాసి ఉన్నట్లు కనిపించే ఫొటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఈ ఫొటో సూర్యాపేట రూట్‌లో నడిచే ఆర్టీసీ బస్సులో తీసింది అని పలువురు నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా చెబుతున్నారు. దీంతో నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. "ఇన్నాళ్లకు మాకు కూడా గౌరవం దక్కింది", "ఇకపై బస్సులో సీటు దొరికే అవకాశముంది" అంటూ కొందరు పురుషులు సరదాగా ఫన్నీ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఈ బోర్డు నిజంగా ఆర్టీసీ ఏర్పాటు చేసిందా లేక ఎవరైనా సరదాగా మార్చారా అంటూ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ ఫొటో నిజమైందా కాదా అనేది మాత్రం స్పష్టత లేదు. కొందరు నెటిజన్ల అభిప్రాయం ప్రకారం.. అసలు బోర్డుపై ఉన్న స్త్రీలను అనే పదాన్ని డిజిటల్ ఎడిటింగ్ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో 'పురుషులను'గా మార్చి సోషల్ మీడియాలో వైరల్ చేశారని పేర్కొంటున్నారు.

# భారత్ నుంచి రష్యాకు పెట్రోల్...

న్యూఢిల్లీ, జూలై 17,ఉక్రెయిన్?రష్యా వార్ మూడేళ్లుగా కొనసాగుతోంది. ఇటీవల ఉక్రెయిన్ డ్రోన్లతో రష్యాపై విరుచుకుపడుతోంది. యుద్ధం కారణంగా రష్యా ఆయిల్‌ను భారత్ కొనుగోలు చేస్తోంది. దీంతో రష్యాకు ఆర్థికంగా అండగా ఉంటుంది. ఈ కారణంతో భారత్‌పై అమెరికా సుంకాలు విధించింది. కానీ, ఇటీవలి ఇరాన్?అమెరికా వార్ కారణంగా రష్యా ఆయిల్ దిగుమతికి భారత్‌కు అనుమతి ఇచ్చింది. కానీ, ఉక్రెయిన్ దీర్ఘకాలిక డ్రోన్ దాడులతో రష్యా ఆయిల్ రిఫైనరీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2025 ఆగస్టు నుంచి మరింత ఉధృతమైన ఈ




దాడులు 2026 మధ్య నాటికి రష్యా మొత్తం రిఫైనింగ్ సామర్థ్యంలో సుమారు 40 శాతం వరకు పనిచేయకుండా చేశాయి. ఫలితంగా దేశంలో పెట్రోల్, డీజిల్ ఉత్పత్తి భారీగా తగ్గి, దేశవ్యాప్తంగా ఇంధన కొరత, రేషనింగ్, ధరల పెరుగుదల ఏర్పడ్డాయి. పలు ప్రాంతాల్లో ఇంధన అమ్మకాలపై నియంత్రణలు విధించారు.ఈ సంక్షోభం నేపథ్యంలో రష్యా ఇండియా నుంచి పెట్రోల్ దిగుమతులు ప్రారంభించింది. జూలై 2026 మొదటి వారంలోనే భారత్ నుంచి సముద్ర మార్గంలో కనీసం 60 వేల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రష్యాకు చేరింది. ఇటీవల రోస్‌నెఫ్ట్, గాజ్‌ప్రామ్ నెఫ్ట్, లుకోయిల్ వంటి ప్రముఖ రష్యన్ కంపెనీలు భారతీయ ఆయిల్ రిఫైనరీలను సంప్రదించి అదనపు సరఫరా కోరాయి. ఇది రెండు దేశాల మధ్య శక్తి వాణిజ్యంలో ఒక విలక్షణమైన మార్పుగా చెప్పవచ్చు. భారత్ రష్యా నుంచి డిస్కౌంట్‌లో క్రూడ్ ఆయిల్ కొని రిఫైన్ చేసి పెట్రోల్ తయారు చేస్తోంది. ఇప్పుడు ఆ పెట్రోల్‌ను తిరిగి రష్యాకు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది భారతీయ ఆయిల్ కంపెనీలకు అదనపు ఆదాయం కలిగించే అవకాశం కల్పిస్తోంది.ఈ పరిణామం ఇండియా?రష్యా సంబంధాలను మరింత బలపరుస్తోంది. భారత్ దీర్ఘకాలంగా రష్యా క్రూడ్‌ను డిస్కౌంట్‌లో కొంటూ దేశ ఇంధన భద్రతను కాపాడుకుంటోంది. ఇప్పుడు రష్యా భారత్ రిఫైనింగ్ సామర్థ్యాన్ని ఆశ్రయిస్తోంది. ఇది రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత లోతుగా చేస్తుంది. భారత్‌కు ఇది వ్యూహాత్మకంగా మంచి అవకాశం. రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. అదనపు ఎగుమతులు లాభాలను పెంచుతాయి.ఈ పరిణామాల నేపథ్యంలో గ్లోబల్ క్రూడ్ ఆయిల్ ధరలు వరుసగా పెరుగుతున్నాయి. రష్యా రిఫైనింగ్ సామర్థ్యం తగ్గడం వల్ల ప్రపంచ మార్కెట్‌లో ఇంధన సరఫరా అనిశ్చితంగా మారింది. ఇది ధరలను పైకి తీసుకెళ్తోంది. భారత్ వంటి దేశాలకు ఇది ద్వంద్వ ప్రభావం చూపుతోంది. ఒకవైపు దిగుమతి ఖర్చు పెరుగుతోంది, మరోవైపు ఎగుమతి అవకాశాలు పెరుగుతున్నాయి.ఈ పరిణామం యుద్ధం వల్ల ఆయిల్ వాణిజ్యంలో ఎలా మార్పులు వస్తాయో చెబుతోంది. రష్యా ఒకప్పుడు ప్రపంచానికి ఇంధనం సరఫరా చేసే దేశం. ఇప్పుడు భారత్ నుంచి సహాయం కోరుతోంది. భారత్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా లాభపడుతోంది. అయితే దీర్ఘకాలికంగా రష్యా తన రిఫైనరీలను మరమ్మతు చేసుకోవడం, ప్రత్యామ్నాయ ఉత్పత్తి మార్గాలు కనుగొనడం అవసరం.

# టాటూ వేయించుకున్నారా..? అయితే మీకు గుడ్ న్యూస్



టాటూ అంటే శరీరంలోని చర్మంపై సూదితో రంగులను గుచ్చి వేయించుకునే ఒక రకమైన చిత్రం లేదా అక్షరం. ఇది ఒక రకమైన శరీర అలంకరణ. టాటూలు చాలా కాలం నుండి ప్రపంచంలోని వివిధ సంస్కృతులలో ఉపయోగించబడుతున్నాయి. అవి కొన్నిసార్లు ఆధ్యాత్మిక లేదా సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి.టాటూ వేయించుకోవడం ప్రధానంగా ఒక వ్యక్తిగత ఎంపిక. ఇది కళాత్మకంగాను, ఆత్మనిర్వచనంగాను ఒక వ్యక్తిని ప్రతిబింబిస్తుంది. దీని వల్ల వచ్చే లాభాలు ఎక్కువగా మానసికమైనవే. టాటూ వేయించుకోవడం వల్ల కలిగే కొన్ని లాభాలు: తమ శరీరంపై ఒక కళాఖండాన్ని మోసుకునే భావన చాలా మందికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. టాటూ ఒక వ్యక్తి యొక్క విలువలు, అనుభవాలు, అభిరుచులను ప్రతిబింబిస్తుంది. ఇది తనను తాను గుర్తించుకోవడానికి ఒక మార్గం.ఒక ముఖ్యమైన సంఘటన, వ్యక్తి లేదా భావాన్ని జ్ఞాపకం చేసుకోవడానికి టాటూ ఒక శాశ్వతమైన మార్గం.అదే రకమైన టాటూలు ఉన్న వ్యక్తులతో కనెక్ట్ అవ్వడానికి ఇది ఒక మార్గం.టాటూలు ఒక రకమైన కళాత్మక అభివ్యక్తి. " లోదుస్తులు ధరించి పడుకుంటే అంతే సంగతి..!" టాటూ వేయించుకోవడం వల్ల కలిగే కొన్ని నష్టాలు: అంటువ్యాధులు, అలర్జీలు వంటివి వచ్చే అవకాటం ఉంది.కొంతమంది తర్వాత తమ టాటూ గురించి పశ్చాత్తాపపడవచ్చు.కొన్ని వృత్తులలో టాటూలు అంగీకరించబడకపోవచ్చు. టాటూ వేయించుకోవాలని నిర్ణయించుకునే ముందు ఈ విషయాలను గుర్తుంచుకోండి: మీరు ఎంచుకునే డిజైన్ మీకు ఎంతకాలం నచ్చుతుందో ఆలోచించండి. అనుభవం ఉన్న, పరిశుభ్రమైన పద్ధతులను పాటించే ఆర్టిస్ట్‌ని ఎంచుకోండి.టాటూ వేయించుకోవాలనుకునే స్థానం కూడా ముఖ్యం.టాటూ వేయించుకున్న తర్వాత దానిని జాగ్రత్తగా చూసుకోవాలి. ముగింపు: టాటూ వేయించుకోవడం ఒక వ్యక్తిగత ఎంపిక. మీరు టాటూ వేయించుకోవాలని నిర్ణయించుకుంటే, జాగ్రత్తగా ఆలోచించి, నమ్మకమైన టాటూ ఆర్టిస్ట్‌ను ఎంచుకోండి. అలాగే, టాటూ వేయించుకున్న తర్వాత సరైన జాగ్రత్తలు తీసుకోండి.

# కుక్కలు ఆత్మహత్య చేసుకుంటాయని మీకు తెలుసా..?



కుక్కలు ఆత్మహత్య చేసుకుంటాయా అనే ప్రశ్న చాలా ఆసక్తికరమైనది. మనం సాధారణంగా ఆత్మహత్య అనేది మానవులకు సంబంధించిన విషయంగా భావిస్తాము. కానీ, కుక్కలు వంటి జంతువులు ఎందుకు ఇలాంటి ప్రవర్తనను ప్రదర్శిస్తాయనేది చాలా మందికి సందేహం. స్కాట్లాండ్‌లోని ఓవర్‌టౌన్ బ్రిడ్జి: ఈ విషయానికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా చాలా కథనాలు ఉన్నాయి. వాటిలో ఒకటి స్కాట్లాండ్‌లోని ఓవర్‌టౌన్ బ్రిడ్జికి సంబంధించినది. ఈ బ్రిడ్జిని 'డాగ్ సూసైడ్ బ్రిడ్జి' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే, చాలా సంవత్సరాలుగా ఈ బ్రిడ్జి నుండి అనేక కుక్కలు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు నివేదికలు వచ్చాయి. "కుక్కలు ఎందుకు ఏడుస్తాయో తెలుసా..?" ఎందుకు ఇలా జరుగుతుంది? కొందరు ఈ బ్రిడ్జి యొక్క భౌగోళిక స్థితి, వాతావరణం వంటి కారణాల వల్ల కుక్కలు ఆకర్షితులవుతున్నాయని భావిస్తున్నారు.కొందరు కుక్కలు కొన్ని రకాల మానసిక సమస్యలతో బాధపడుతున్నాయని, అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తున్నాయని అంటున్నారు.కొందరు కుక్కల యజమానుల ప్రవర్తన, వారి మానసిక స్థితి కూడా కుక్కల ప్రవర్తనను ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు.నిజానికి ఏమి జరుగుతుందో ఇంకా తెలియదు.వీటిలో ఏ సిద్ధాంతం నిజమో ఇంకా స్పష్టంగా తెలియదు. ఈ విషయంపై పరిశోధకులు ఇంకా అధ్యయనం చేస్తున్నారు. 40 శాతం ఉన్న గిరిజనులు, ముస్లీంలే కీలకం ముఖ్యమైన విషయం: కుక్కలు ఆత్మహత్య చేసుకుంటున్నాయనే వార్తలను చూసి చాలామంది భయపడతారు. కానీ, ఈ విషయం గురించి అతిగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కుక్కలు మానవుల లాగా భావిస్తాయి. వాటి ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

# గాల్‌బ్లాడర్‌లో స్టోన్స్ ఎందుకు ఏర్పడతాయి..? సర్జరీ తప్పనిసరా..?

శరీరంలోని వివిధ భాగాల్లో ఈమధ్య రాళ్లు తయారు కావడం కామన్ అయిపోయింది. మూత్రపిండాలు, పిత్తాశయంలో స్టోన్స్ ఫార్మ్ కావడం గురించి తరచుగా వినబడుతున్నాయి. మొదటగా చిన్నగా మొదలై క్రమేపీ వీటి సైజ్ పెరుగుతూ పోతుంది. తద్వారా ఆయా శరీర భాగాల్లో అసౌకర్యంతో పాటు తీవ్రమైననొప్పి కలుగుతుంది. అవసరమైతే పరిస్థితి శస్త్రచికిత్స వరకు దారితీసే అవకాశం ఉంది. కొలెస్ట్రాల్ లేదా బిలిరుబిన్ స్థాయిలు పిత్తాశయంలో అధికంగా ఉన్నప్పుడు అక్కడ రాళ్లు ఏర్పడతాయి. వాటిని బయటకు పంపించడంలో పిత్తాశయం విఫలమయ్యే పక్షంలో అవి అక్కడే ఉండిపోయి సైజ్ పెరుగుతూ ఉంటాయి. తరచుగా అక్కడ రిలీజ్ అయ్యే కొలెస్ట్రాల్, కాల్షియం మరియి ఇతర ద్రవాల వల్ల రాళ్ల పరిమాణం మరియు కూర్పులో మార్పు ఉంటుంది. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?" గాల్ బ్లాడర్ లేదా పిత్తాశయంలో రాళ్ల సైజ్ పెద్దదైతే ఏకంగా ఆ భాగాన్ని సర్జరీ చేసి తీసివేయాలని వైద్యులు నిర్ణయిస్తారు. లాపరోస్కోపిక్ కోలిసిస్టెక్టమీగా పిలిచే ఈ చికిత్స.. నొప్పితో పాటు ఇతర ఆరోగ్య ప్రమాదాల నుంచి బయటపడేందుకు ఓ సురక్షితమైన ప్రక్రియగా చెప్పవచ్చు. అయితే ఈ సమస్యకు ఖచ్చితంగా శస్త్రచికిత్స అవసరం ఉంటుందని చెప్పలేము. పిత్తాశయం వాపు, గాయం, దీర్ఘకాలిక మంట, క్యాన్సర్ లేదా సాధారణ కణితులు ఏర్పడిన సందర్భాల్లో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించి దాన్ని తొలగించాల్సి ఉంటుంది. అయితే దీన్ని నిర్ధారించేందుకు ముందుగా కొన్ని పరీక్షలు లేదా ప్రక్రియలు జరపాల్సిన అవసరం ఉండవచ్చు. ఇన్ఫెక్షన్ లేదా కాలేయ సమస్యలను తనిఖీ చేసేందుకు రక్త పరీక్ష, చెస్ట్ అల్ట్రాసౌండ్, అు స్కాన్‌లను రిఫర్ చేయవచ్చు. 40 శాతం ఉన్న గిరిజనులు, ముస్లీంలే కీలకం । లాపరోస్కోపిక్ పద్ధతి ద్వారా సాధారణంగా పిత్తాశయం తొలగింపు చేపడతారు. ఇందులో ఒక సెంటీమీటర్ కంటే తక్కువ సైజ్‌లో చిన్న హోల్ చేస్తారు. తద్వారా తక్కువ నొప్పితో పాటు త్వరగా కోలుకుని సాధారణ రోజువారీ పనులు చేసుకోవచ్చు. చాలా మంది రోగులు సర్జరీ అనంతరం కేవలం 4-6 గంటలలోపు నడవగలరు. 24 నుంచి 48 గంటలలోపు డిశ్చార్జ్ కావచ్చు. ఓపెన్ సర్జరీ అనేది నేడు చాలా అరుదుగా జరుగుతుంది.



# దోమల బెడదను నివారించే వంటింటి చిట్కాలు.. ఇలా చేస్తే పరార్..!

దోమలు అనేవి ప్రతి ఇంట్లోనూ సాధారణ సమస్య. ఇవి ఆరోగ్యానికి ప్రమాదకరమైన జబ్బులను వ్యాప్తి చేస్తాయి. అందుకే వీటిని నివారించడం చాలా ముఖ్యం. ఎటువంటి రసాయనాలను ఉపయోగించకుండా సహజసిద్ధమైన పద్ధతులతో దొమలను నశింపజేయవచ్చు. వంటింట్లో అందుబాటులో ఉండే కొన్ని చిట్కాలతో దోమల సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చు. 1. లవంగాలు లవంగాలు – నిమ్మరసాన్ని మిక్స్ చేసి దోమలు ఉండే ప్రదేశాల్లో ఉంచండి. దీని వాసన దోమలను తట్టుకోలేకపోతుంది. లవంగపు గింజలను నీటిలో ఉడికించి ఆ నీటిని ఇంట్లో అటూ ఇటూ చల్లుకోవచ్చు. లవంగపు నూనెను దీపం వెలిగించేటప్పుడు కొన్ని చుక్కలు వేయవచ్చు. ఇలా చేయడం వల్ల దోమల బెడద తగ్గుతుంది. "కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగితే కిడ్నీల్లో రాళ్లు వస్తాయా? " 2. నిమ్మరసం, నిమ్మకాయ తొక్కల ఉపయోగం దోమలను ఆకర్షించకుండా చేయడానికి నిమ్మరసాన్ని నీటిలో కలిపి ఇళ్ల మూలల్లో చల్లి చూడండి. నిమ్మకాయ తొక్కలను దొమలు ఎక్కువగా చేరే ప్రదేశాల్లో ఉంచితే అవి దూరంగా ఉంటాయి. 3. వెల్లుల్లి నీరు వెల్లుల్లి రెబ్బలను కోసి గదిలో ఉంచడం ద్వారా దోమలను దూరం చేయవచ్చు. వెల్లుల్లిని నీటిలో మరిగించి ఆ నీటిని గదుల్లో స్ప్రే చేయండి. వెల్లుల్లి వాసన దోమలను దూరంగా ఉంచుతుంది. కర్పూరాన్ని చిన్న పాత్రలో వెలిగించి గదిలో ఉంచితే దొమలు మరణిస్తాయి. 4. తులసి తులసి ఆకులను నీటిలో ఉడికించి ఆ నీటిని స్ప్రే చేయవచ్చు. ఈ మొక్కలను ఇంట్లో పెంచుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చు. తులసి మొక్కను ఇంటి ముందు పెంచడం వల్ల కూడా దొమలు ఇంట్లోకి రావు. తులసి ఆకుల రసం దోమలను ఆకర్షించకుండా చేస్తుంది. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" 5. లెమన్ గ్రాస్ లెమన్ గ్రాస్ నూనెను దీపం వెలిగించేటప్పుడు కొన్ని చుక్కలు వేయవచ్చు. లెమన్ గ్రాస్ ఆకులను నీటిలో ఉడికించి ఆ నీటిని స్ప్రే చేయవచ్చు. వేప నూనెను నీటిలో కలిపి గదుల్లో స్ప్రే చేస్తే దోమలు దూరంగా ఉంటాయి. 6. కాఫీ పొడి వంటింట్లో ఉన్న కాఫీ పొడి దోమలను మటుమాయం చేయడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నీటి నిల్వ ప్రాంతాల్లో కాఫీ పొడిని చల్లితే దోమ గుడ్లు పగిలిపోతాయి. అదే విధంగా నిమ్మపొడి లేదా వేప పొడిని దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చల్లితే అవి దూరంగా ఉంటాయి. 7. నీలగిరి నూనె నీలగిరి నూనెను కొబ్బరి నూనెతో కలిపి చర్మంపై రాసుకుంటే దోమలు దూరంగా ఉంటాయి. ఈ నూనెను నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా కూడా మంచి ఫలితాలు వస్తాయి. పుదీనా ఆకులను మరిగించి, ఆ నీటిని గదుల్లో స్ప్రే చేస్తే దోమలు ఇంట్లో ఉండవు. "చింత గింజలతో ఎంత ఆరోగ్యమో తెలిస్తే అస్సలు పారెయ్యరు!" నివారణకు చిట్కాలు: నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచండి. ఇంట్లో వాతావరణాన్ని ఎప్పుడూ శుభ్రంగా ఉంచడం ద్వారా దోమల సమస్య తగ్గుతుంది. కిటికీలకు దోమల చంద్దులుఅమర్చడం మేలు. ఈ సహజ పద్ధతులను పాటించడం ద్వారా దోమలను దూరంగా ఉంచుకోవచ్చు . కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



# ఎక్కిళ్ళు ఆరోగ్య సమస్యలకు సంకేతమా?.. అన్నం తినేటప్పుడు వస్తే ?

ఎక్కిళ్లు అనేవి శరీరంలో డయాఫ్రాగమ్ అనే కండరానికి సంబంధించి జరిగే అనియంత్రిత చర్య. ఇది ఊపిరితిత్తుల కింద ఉండే కండరమై, శ్వాసకు సహాయపడుతుంది. డయాఫ్రాగమ్ అకస్మాత్తుగా సంకోచించడం వలన శ్వాసనాళం అకస్మాత్తుగా మూసుకుపోయి ఎక్కిళ్లు వస్తాయి. ఈ శబ్దం అనేది గ్లోటిస్ నే భాగం అకస్మాత్తుగా మూసుకుపోవడం వల్ల ఉత్పన్నమవుతుంది. ఎక్కిళ్లు ఎందుకు వస్తాయి? ఎక్కిళ్లు అనేవి అనేక కారణాల వల్ల కలగవచ్చు. వేగంతో అన్నం తినడం వల్ల గాలి కూడా ఎక్కువగా పేగులలో చేరుతుంది, ఇది ఎక్కిళ్లకు దారితీస్తుంది. బిగ్గరగా నవ్వడం, వేగంగా తినడం, లేదా చల్లటి పానీయాలను తాగడం వల్ల ఎక్కువ గాలి మింగబడుతుంది. ఇలాంటి సమయంలో ఎక్కిళ్లు వచ్చే అవకాశం ఉంది. కారం ఎక్కువగా ఉన్న ఆహారం, లేదా శరీరానికి అలెర్జీ కలిగించే పదార్థాలు తీసుకుంటే ఎక్కిళ్లు వస్తాయి. మానసిక ఒత్తిడి లేదా భావోద్వేగాలు కూడా ఎక్కిళ్లకు కారణమవుతాయి. కొన్ని విటమిన్లు , ఖనిజాల లోపం కూడా డయాఫ్రాగమ్‌కు ఇబ్బంది కలిగించవచ్చు. "కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగితే కిడ్నీలో రాళ్లు వస్తాయా? " అన్నం తినేటప్పుడు ఎక్కిళ్లు రావడం అన్నం తినేటప్పుడు ప్రత్యేకంగా ఎక్కిళ్లు రావడానికి ప్రత్యేకమైన కారణాలు ఉన్నాయి. చిన్నగా నమిలి తినకుండా పెద్ద ముక్కలు మింగడం వల్ల గాలి ఊపిరితిత్తుల్లోకి చేరుతుంది. తిన్న ఆహారపు ఉష్ణోగ్రత డయాఫ్రాగమ్‌ను ప్రభావితం చేయవచ్చు. తినేటప్పుడు తగినంత నీరు తీసుకోకపోతే ఆహారం తేలికగా దిగదు, ఇది ఎక్కిళ్లకు కారణం అవుతుంది. ఎక్కిళ్లను తగ్గించే చిట్కాలు చిన్నగా చల్లటి నీటిని మెల్లగా తాగితే ఎక్కిళ్లు తగ్గుతాయి. ఒకసారి లోతుగా శ్వాస తీసుకుని కొంతసేపు ఆపి విడుదల చేయడం వల్ల ఎక్కిళ్లు తగ్గుతాయి. ఒక స్పూన్ తేనెను నోట్లో ఉంచి మెల్లగా మింగడం ఉపశమనం ఇస్తుంది. ఎక్కిళ్లు వచ్చినప్పుడు తినే ప్రక్రియను తాత్కాలికంగా ఆపి కొన్ని నిమిషాలు వేచి చూస్తే ఫలితం ఉంటుంది. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? ఎక్కిళ్లు సాధారణంగా తక్కువ సేపులో తగ్గిపోతాయి. అయితే, అవి గంటల తరబడి లేదా రోజులు పాటు కొనసాగితే, అది ఓ శరీర సంబంధ సమస్యకు సంకేతం కావచ్చు. అందువల్ల వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. ఎక్కిళ్లు చిన్న సమస్యగా కనిపించినప్పటికీ, కొన్ని జాగ్రత్తలతో అవి పూర్తిగా నివారించవచ్చు. నమిలి తినడం, ఆహారాన్ని సరిగా తీసుకోవడం వంటి అలవాట్లతో ఎక్కిళ్లను తగ్గించుకోవడం సాధ్యం.



ఇయ్యాల తెలంగాణ



# 9 రూపాయిలకు చేరిన కోడిగుడ్డు ధర



కాకినాడ, జూలై 17, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్‌లో కోడి గుడ్డు ధర సామాన్యుడిపై గుదిబండలా మారింది. కోళ్ల ఫారాల వద్దే ఒక్కో కోడి గుడ్డు రూ. 6.95 పైసలతో రికార్డు స్థాయికి చేరుకుంది. ఇప్పటి వరకు ఇదే అత్యధిక ధర కావడం విశేషం. ఫారాల వద్ద రూ. 6.95 పైసలు ఉన్న కోడి గుడ్డు ధర రిటైల్ మార్కెట్‌లో రూ. 8.50 పైసలకు పైగానే పలుకుతుంది. గతేడాది ఇదే రోజున రూ. 4.90 పైసలు ఉండగా ఇప్పుడు డబుల్ అయింది.నిత్యావసర ధరలు రోజురోజుకూ పెరిగిపోతూనే ఉన్నాయి. తాజాగా కోడిగుడ్డు ధర కూడా ఆకాశాన్ని తాకింది. మిడిల్ క్లాస్ ఇళ్లల్లో నాన్ వెజ్‌కి ప్రత్యామ్నాయంగా ఉన్న గుడ్డు ధర చూసి ప్రజలు షాక్ అవుతున్నారు. కోళ్ల ఫారాల దగ్గరే రికార్డు స్థాయికి ధర చేరగా.. ఇక బయట మార్కెట్లలో ఏ రకంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సడెన్‌గా పెరిగిన ఈ కోడి గుడ్డు రేటుతో సామాన్యుడు సతమతమవుతున్నాడు. తూర్పుగోదావరి జిల్లాలో కోళ్ల ఫారాలు చాలా ఎక్కువ. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాలు, విదేశాలకు కూడా ఇక్కడి గుడ్లే ఎగుమతి అవుతుంటాయి. అలాంటి తూర్పు గోదావరి జిల్లాలో కోళ్ల ఫారం వద్దే గుడ్డు ధర రూ. 6.95 పైసలు ఉంది. ఇప్పటి వరకు కోడి గుడ్డు ధర అత్యధికంగా ఉన్న రేటు కూడా ఇదే కావడం విశేషం.తూర్పు గోదావరి జిల్లాలో సాధారణంగా 1.3 కోట్లకు పైగా కోళ్లు ఉండగా రోజుకు కోటి వరకు గుడ్లు ఉత్పత్తి అవుతుండటం సర్వసాధారణం. ఈ ఏడాది ఎండల తీవ్రత అధికంగా ఉండటం వల్ల కోళ్లు కూడా చాలా ఎక్కువగానే మృతిచెందాయి. అధికారికంగా ఈ సంఖ్యం 16.35 లక్షలు ఉండగా, అనధికారికంగా 20 లక్షలకు పైగా కోళ్లే మృతి చెందాయని రైతులు చెబుతున్నారు. దాంతో పాటు బతికిన కోళ్లు కూడా పూర్తి స్థాయిలో గుడ్లు పెట్టకపోవడంతో గుడ్ల కొరత ఏర్పడింది.ప్రస్తుతం కోళ్ల ఫారాల వద్ద గుడ్డు ధర రూ. 6.95 పైసలు ఉండగా, అదే బహిరంగ మార్కెట్‌లో రూ. 8.50 పైసలకు పైనే విక్రయిస్తున్నారు. గతేడాది ఇదే రోజు రూ. 4.94 పైసలు ఉండగా ఇప్పుడు ఆ ధర రెట్టింపయింది. దీంతో పాటు కిలో చికెన్ ధర కూడా రూ. 300కు పైమాటే. దాణా ధరలు విపరీతంగా పెరగడంతోనే ఈ ధరలు పెరిగాయని రైతులు అంటున్నారు. సోయా ధర టన్ను రూ. 40 వేల నుంచి రూ. 65 వేలకు, నూనె తీసిన తౌడు ధర రూ. 12 వేల నుంచి రూ. 22 వేలకు మొక్కజొన్న ధర కూడా పెరిగిందని రైతులు చెబుతున్నారు.

# అమరావతిలో ఎకరం 8 కోట్లు

న్యూఢిల్లీ, జూలై 17అమరావతి రాజధాని భూముల విలువ సరికొత్త రికార్డు సృష్టించింది. స్టార్ హోటళ్ల కోసం ఎకరానికి రూ.8.20 కోట్ల ధరను సీఆర్డీఏ నిర్ణయించింది. అమరావతిలో ఇప్పటి వరకు ప్రభుత్వ భూముల కేటాయింపుల్లో ఇదే అత్యధిక ధర. అదే సమయంలో ప్రైవేట్ స్కూళ్ల కోసం ఎకరానికి రూ.4.10 కోట్ల ధరతో ఐదు స్టార్ హోటళ్లు, ఐదు ప్రైవేట్ పాఠశాలల ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించింది. అమరావతిలో రాజధాని నిర్మాణం వేగం పుంజుకుంటున్న వేళ సీఆర్డీఏ తీసుకున్న ఈ కీలక నిర్ణయం.. అమరావతి నగరానికి మరో మైలురాయిగా నిలిచిపోనుంది. అయితే, అమరావతిలో ఇప్పటివరకూ కేటాయించిన భూముల్లో ఇదే అత్యధిక రేటు.. స్టార్ హోటళ్లకు 9.19 ఎకరాలు.. ప్రైవేట్ స్కూళ్లకు 15.80 ఎకరాల భూమిని అఖీఆం కేటాయించింది. స్కూల్ నిర్మాణం కోసం 33ఏళ్ల పాటు భూమిని లీజుకు తీసుకోవచ్చు. ఇక.. హోటల్ నిర్మాణానికి కేటాయించిన భూమి.. ఎకరానికి రూ.8.20 కోట్ల ధర నిర్ణయించింది అఖీఆం..రాజధానిలో మూడు త్రీ స్టార్, రెండు ఫోర్ స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయనున్నారు. హోటల్ భూములను ఫ్రీహోల్డ్ పద్ధతిలో కేటాయిస్తారు. హోటల్ ఏర్పాటు చేయాలంటే కనీసం రూ.75 కోట్ల పెట్టుబడి తప్పనిసరి. ప్రతి హోటల్‌లో కనీసం 125 గదులు ఉండాలి. ప్రతి గది 5 స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ప్రతి హోటల్ భవనంపై హెలిప్యాడ్ ఏర్పాటు చేయడం తప్పనిసరి. హోటల్ నిర్వహణకు కనీసం 175 మంది సిబ్బంది ఉండాలి. కన్వెన్షన్, బ్యాంకెట్ హాళ్లు ఏర్పాటు చేసి ఏడాదికి కనీసం 2,500 మందికి ఉపాధి కల్పించేలా ప్రణాళిక ఉండాలని సీఆర్డీఏ షరతు విధించింది.హోటళ్లను నిర్మించే సంస్థలు సీఆర్డీఏకు ప్రత్యేక సౌకర్యాలు కూడా కల్పించాలి. ప్రతి ఏడాది 15 రోజుల పాటు గదులను సీఆర్డీఏ వినియోగానికి ఉచితంగా అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ సమావేశాలు, సదస్సుల కోసం బ్యాంకెట్ హాలును కూడా ఏడాదికి 15 రోజుల పాటు ఉచితంగా ఇవ్వాలి. ఏడాది లోపు బ్యాంకు గ్యారంటీ సమర్పించడంతో పాటు, నిర్ణీత గడువులో నిర్మాణాలు పూర్తి చేయాలి. ఒప్పంద నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు, బ్యాంకు గ్యారంటీ జప్తు వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని టెండర్లలో స్పష్టం చేసింది.రాజధానిలో నాణ్యమైన విద్యా సంస్థలను ప్రోత్సహించేందుకు ఐదు ప్రైవేట్ స్కూళ్ల ఏర్పాటుకు 15.80 ఎకరాల భూమిని కేటాయించింది. ఎల్‌కేజీ నుంచి ప్లస్-2 వరకు విద్య అందించే పాఠశాలలు ఏర్పాటు చేయాలని టెండర్లలో పేర్కొంది. స్కూళ్లకు ఎకరానికి రూ.4.10 కోట్ల ధర నిర్ణయించి, 33 ఏళ్ల లీజు ప్రాతిపదికన భూములు కేటాయించనుంది. తుళ్లూరు, నవులూరు, పెనుమాక, కృష్ణాయపాలెం, దొండపాడు ప్రాంతాల్లో ఈ స్కూళ్లు ఏర్పాటు కానున్నాయి.రాజధానికి తరలివస్తున్న ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, న్యాయవ్యవస్థ సిబ్బంది, దేశీయ-విదేశీ పెట్టుబడిదారులు, కన్సల్టెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ హోటళ్లు, విద్యాసంస్థలకు సీఆర్డీఏ ప్రాధాన్యం ఇస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాల రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ఈ టెండర్లు మరో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.



# హస్తినకు పోయి రావలె...



విజయవాడ, జూలై 17, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి త్వరలోనే దేశ రాజధాని ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నెల 20వ తేదీ నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, అదే సమయంలో ఆయన ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న రాజకీయ పరిణామాలు, లాకప్ డెత్ వ్యవహారాలూ తమ పార్టీ శ్రేణులపై జరుగుతున్న దాడుల అంశాన్ని జాతీయ స్థాయిలో చర్చకు పెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుందని సమాచారం.ఈ పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ కేంద్ర ప్రభుత్వ పెద్దలను, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా ఇతర కీలక నాయకులను కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏపీలో ప్రస్తుతం నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితిపై ఆయన కేంద్రానికి ఒక సమగ్ర నివేదికను సమర్పించనున్నట్లు వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడులు, ఆస్తుల ధ్వంసం మరియు నమోదైన కేసుల వివరాలను ఆయన కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్లనున్నారు.కేంద్ర ప్రభుత్వ పెద్దలతో పాటు పార్లమెంట్ వేదికగా జాతీయ మీడియా మరియు ఇతర ప్రాంతీయ పార్టీల మద్దతు కూడగట్టేందుకు కూడా జగన్ వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. తమ పార్టీకి ఉన్న ఎంపీల ద్వారా పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఏపీ పరిణామాలపై గళం విప్పేలా ప్రణాళిక సిద్ధం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన నాయకులను వేధిస్తున్నారనే కోణంలో కేంద్రానికి ఫిర్యాదు చేయడం ద్వారా, కూటమి ప్రభుత్వంపై జాతీయ స్థాయిలో ఒత్తిడి తీసుకురావచ్చని జగన్ భావిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేతలను ఇంకా యాక్టివ్ చేయాల్సిన అవసరం ఉంది. ఎన్నికలు పూర్తయి రెండేళ్లవుతున్నా ఇంకా కొందరు నేతలు మాత్రమే పార్టీలో యాక్టివ్ రోల్ పోషిస్తున్నారు. అందులోనూ ఒక సామాజికవర్గానికి చెందిన నేతలే ఎక్కువగా మీడియాలో కనిపిస్తున్నారు. మిగిలిన నేతలు బయటకు రావడం లేదు. వైఎస్ జగన్ అనేక పర్యటనలు చేస్తున్నారు. జిల్లాలు తిరుగుతున్నారు. అయినా అక్కడి వరకే నేతలు పరిమితమవుతున్నారు. పూర్తి స్థాయిలో నేతలు యాక్టివ్ కాకపోవడంతో వైసీపీ క్యాడర్ కొంత అయోమయంలో ఉంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండటంతో నేతలు కనెక్ట్ కాకుంటే గెలుపు అసాధ్యమని చెబుతున్నారు. జగన్ పర్యటనలు విజయవంతం అవుతున్నప్పటికీ ఎన్నికల సమయానికి క్యాడర్, లీడర్ కలసి పనిచేస్తేనే కొంత సక్సెస్ లభిస్తుంది. కానీ ఇప్పుడు దాదాపు వంద నియోజకవర్గాల్లో ఆ పరిస్థితి కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం ఇంకా వేచి చూడాలని నాయకులు అనుకోవడమే. ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కొంత ఊపు మీద ఉన్నప్పటికీ వారికి అవసరమైన న్యాయ సాయాన్ని అందించడంలోనూ లీడర్లు విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో జగన్ అనేక సార్లు సమావేశాలు పెట్టి నేతలకు హిత బోధ చేసినప్పటికీ నేతల్లో మార్పులు రాకపోవడం, కొందరు టీడీపీ ఎమ్మెల్యేలతో కలసి వ్యాపారాలు సాగించడం వంటి కారణాలు ఈ పరిస్థితికి కారణమని కార్యకర్తలే నేరుగా ఆరోపణలు చేస్తున్నారు.. వైసీపీ అధినేత గా జగన్ ఈసారి కూడా తన వల్లనే పార్టీ గెలుస్తుందన్న భ్రమలో ఉన్నారు. కానీ ఆ భ్రమ నుంచి ఎంత త్వరగా బయటపడితే అంత మంచిదన్న సూచనలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో క్యాడర్ కు లీడర్ కు మధ్య సమన్వయం లేమితోనే దారుణ ఓటమి చవి చూడాల్సి వచ్చిందని చెబుతున్నారు. కానీ తన పర్యటనలకు వస్తున్న జనాలను చూసిన జగన్ కు మాత్రం ఈసారి కూడా తన బొమ్మ అధికారం తెచ్చి పెడుతుందన్న అతి విశ్వాసంతో ఉన్నారు. కానీ అవతల కూటమి కలసి ఉంటే గెలుపు అన్నది అంత సులువు కాదన్న విషయాన్ని గుర్తుంచుకుని వీలయినంత త్వరగా నియోజకవర్గాల వారీగా సమావేశాలు పెట్టుకుంటే మంచిదని కొందరు హితవు పలుకుతున్నారు. మరి జగన్ ఒకరి మాట వినేరకం కాదంటున్న వారు.. అది జరగని పని.. నష్టం జరిగేంత వరకూ ఆయనంతే అంటూ నిట్టూర్చే వారి సంఖ్య వైసీపీలో ఎక్కువగా ఉంది.

# టార్గెట్లతోనే జనసేన పని



విజయవాడ, జూలై 17,ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను జనసేన పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటి నుంచే క్షేత్రస్థాయి వ్యూహాలకు పదును పెడుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో సాధించిన చారిత్రాత్మక విజయాల జోష్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగించాలని, జనసేన పోటీ చేసే ప్రతి స్థానంలోనూ ఖచ్చితంగా గెలిచి తీరాల్సిందేనని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు జనసేన ముఖ్య నాయకులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు పవన్ కళ్యాణ్ పక్కా టార్గెట్లను నిర్దేశిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఎన్నికల్లో ప్రధానంగా ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాలకు గట్టి గండి కొట్టాలని పవన్ కళ్యాణ్ పట్టుదలగా ఉన్నారు. గతంలో అధికార బలాన్ని ఉపయోగించి వైసీపీ ఏకగ్రీవాలు చేసుకున్న దుస్థితి మళ్లీ రాకూడదని, ఎక్కడా ఒక్క స్థానం కూడా వైసీపీ ఏకగ్రీవం కాకుండా పటిష్ఠమైన నిఘా మరియు వ్యూహాలు అమలు చేయాలని ఆయన ఆదేశించారు. కూటమిలోని మిత్రపక్షాలైన తెలుగుదేశం, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూనే, జనసేన బలంగా ఉన్న ప్రాంతాల్లో మేజర్ స్థానిక సంస్థలను కైవసం చేసుకోవడమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ క్లీన్ స్వీప్ చేసిన 21 నియోజకవర్గాల్లోని మేజర్ స్థానిక సంస్థలపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. తాను అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్న ఆ 21 స్థానాల పరిధిలోని మున్సిపాలిటీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో మెజారిటీ స్థానాలను జనసేన ఖాతాలోనే వేయాలని ఆయన పట్టుదలతో ఉన్నారు. గ్రామీణ స్థాయి నుంచి పార్టీ క్యాడర్‌ను యాక్టివ్ చేయడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించి, క్షేత్రస్థాయిలో పార్టీ మూలాలను మరింత బలోపేతం చేయాలని పవన్ కళ్యాణ్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తన సొంత పార్టీ నేతల నుంచే కొంత అసంతృప్తిని ఎదుర్కొంటున్నారు. పవన్ కళ్యాణ్ నయకత్వాన్ని ఎవరూ కాదనడం లేదు. కానీ పొరుగున ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తో పోల్చి మరోసారి చూపుతూ సోషల్ మీడియాలో వస్తున్న పోస్టింగ్ లు పవన్ ను కొంత ఇబ్బంది పెడుతున్నాయి. తమిళనాడులో మొన్నటి ఎన్నికల్లో విజయ్ గెలిచిన వెంటనే ఒంటరిగా పోటీ చేసి గెలిచాడని, మనం ఎందుకు చేయకూడదని జనసేన క్యాడర్ ప్రశ్నించినట్లు పవన్ కల్యాణ్ ఒక సమావేశంలో చెప్పారు. అయితే తమిళనాడుకు, ఆంధ్రప్రదేశ్ కు చాలా తేడా ఉందని, తనను విజయ్ పార్టీతో పోల్చవద్దని కూడా పవన్ కల్యాణ్ పదే పదే చెబుతున్నారుకాగా తమిళనాడు లో విజయ్ సినీ రంగం నుంచి నేరుగా రాజకీయ రంగంలోకి వచ్చారు. అయినా సరే ఏ మాత్రం జంకుబొంకు లేకుండా పాలన చేస్తున్నారు. పాలనలో తన మార్క్ ను విజయ్ చూపుతున్నాడు. అవినీతికి వ్యతిరేకంగా విజయ్ తీసుకుంటున్న నిర్ణయాలు దేశ వ్యాప్తంగా చర్చకు కారణమయ్యాయి. అలాగే ఆకస్మిక తనిఖీలతో విజయ్ ప్రభుత్వ అధికారుల వెన్నుల్లో వణుకు పుట్టిస్తున్నారు. మద్యం విషయంలోనూ, ఇచ్చిన హామీల అమలు విషయంలోనూ ఎక్కడా విజయ్ నిధులు లేవు అని చెప్పడం లేదు. అలాగే ప్రత్యర్థులపై విరుచుకుపడుతూనే తన లక్ష్యమేంటో ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. అయినా తనకు ఎక్కడా రాజకీయ అనుభవం లేదని ఆయన చెప్పుకోవడం లేదు.. కానీ పవన్ కల్యాణ్ మాత్రం తరచూ తనకు పాలన అనుభవం తక్కువని, అందుకే తాను పొత్తు పెట్టుకోవాల్సి వస్తుందని చెప్పడాన్ని జనసైనికులే తప్పుపడుతున్నారు. ఒక ముఖ్యమంత్రికి పాలనా అనుభవం అవసరం లేదని, సామాజిక స్పృహ ఉంటే సరిపోతుందని, పాలనపరమైన వ్యవహారాలను ఉన్నతాధికారులు చూసుకుంటారని, అనుభవజ్ఞులైన మంత్రులను పెట్టుకుంటే పాలన చేయడం పెద్ద కష్టమేమీ కాదని, అలాగనుకుంటే ఎవరూ క్రమేపీ ముఖ్యమంత్రి కాలేదని, తొలిసారి నేరుగా ముఖ్యమంత్రి అయి ఎన్నో జనరంజక కార్యక్రమాలన చేపట్టిన విషయాలను ఈ సందర్భంగా కొందరు సోషల్ మీడియాలో గుర్తు చేస్తున్నారు. ఎపదిహేనేళ్లు పొత్తు పెట్టుకుంటామని చెబుతుండటాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కానీ పవన్ షణ్ముఖ వ్యూహం ఏంటో తెలియదని, అది తెలిసిన తర్వాత తమ గళం విప్పుతామని కొందరు అంటున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సవాల్

విజయవాడ, జూలై 17ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికలను సవాల్ గా తీసుకున్నారు. ముందుగా మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. పట్టణ ఓటర్లు కొంత భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ఓట్లు వేస్తారని చంద్రబాబు నమ్మకం కావచ్చు. పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికలు తర్వాత జరపాలని చంద్రబాబు ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. పట్టణ ప్రాంత ఓటర్లయితే రాష్ట్రంలో జరిగే అభివృద్ధితో పాటు తన పాలనకు, గత పాలనకు బేరీజు వేసుకుని ఓటు వేస్తారని ఆయన నమ్మకంగా ఉన్నట్లుంది. అందుకే తొలుత మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని చంద్రబాబు నిర్ణయించారు. అయితే మున్సిపల్ ఎన్నికలలోనూ కూటమితో కలసి పోటీ చేస్తుండటంతో దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు నిన్న సాయంత్రం జనసేన, బీజేపీ నేతలతో సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల కార్యకర్తల మధ్య ఇబ్బందులు, అపోహాలు లేకుండా చూసుకునేందుకు జిల్లాలు, నియోజకకవర్గాల వారీగా సమావేశాలు పెట్టుకుంటే బాగుంటుందని సూచించారు. ఏ పార్టీకి ఆ పార్టీ సమావేశాలు పెట్టుకుని తమకు బలం ఉన్న ప్రాంతంలో పోటీ చేసే విధంగా క్యాడర్ ను సమాయత్తం చేయాలని చెప్పినట్లు తెలిసింది. దీంతో పాటు ఇక రాష్ట్ర స్థాయిలో కూడా కూటమి సమన్వయ కమిటీ సమావేశాలు తరచూ జరిగేలా ఒక క్యాలెండర్ ను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. . దీనివల్ల మిత్ర పక్షాల మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా ఎన్నికలకు వెళ్లవచ్చని చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. ూఎఖీ ప్రక్రియ పూర్తయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలో చంద్రబాబు ఉన్నారు. ఇదే విషయాన్ని కూటమి సమావేశంలో చెప్పినట్లు తెలిసింది. ప్రభుత్వం గత రెండేళ్లుగా చేసిన మంచి పనులను ప్రజలకు వివరించేలా మూడు పార్టీలు కలసి అన్ని ప్రాంతాల్లో సమావేశాలను ఏర్పాటు చేసుకుని ప్రజలను చైతన్య వంతుల్ని చేయాలని నిర్ణయించారు. ఇక సీట్ల సర్దుబాటు విషయంలో స్థానిక ఎమ్మెల్యేలతో పాటు అక్కడి నేతల అభిప్రాయాలను కూడా తీసుకుని తర్వాత చేసుకుంటే కొంత సత్ఫలితాలనిస్తుందన్న అంచనాలో చంద్రబాబు ఉన్నారు. మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేస్తే ఇక తమకు మిగిలిన ఎన్నికల్లో తిరుగుండదని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల కాలంలో అధికారుల పనితీరు, పాలనపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెట్టాలని, అధికారుల పనితీరు మారాలని ఆయన స్పష్టం చేశారు.పరిపాలనలో గతంలో జరిగిన తప్పులను పునరావృతం చేయవద్దని, విధులు సక్రమంగా నిర్వర్తించాలని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను ఉపేక్షించేది లేదంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేలా, తప్పుడు ప్రచారాలు, వ్యక్తిత్వ హననానికి పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. కులాలు, మతాల పేరుతో చిచ్చుపెట్టే ప్రయత్నాలను తిప్పికొట్టాలని, పబ్లిక్ గ్రీవెన్స్ సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అయినా కొందరు అధికారులు కొంత ప్రభుత్వానికి నెగిటివ్ గా పనిచేస్తున్నారని చంద్రబాబుకు అవగతమయింది. కొందరు కీలక స్థానంలో ఉన్న అధికారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, ఇటువంటి వారిని గుర్తించి జాగ్రత్తగా లేకపోతే భారీ నష్టం తప్పదని మంత్రులను హెచ్చరించారు. ఇటువంటి వారిని గుర్తించి అవసరమైతే వారిని ఆ యా స్థానాల నుంచి తప్పించాలని కూడా మంత్రులకు ఆదేశించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత ఈ విషయం అర్థమయినట్లుంది. గత కొంతకాలంగా ప్రత్యర్థి పార్టీలకు ప్రభుత్వ సమాచారం అందుతుండటంతో పాటు అన్ని రకాల డాక్యుమెంట్లు కూడా వెళుతుండటాన్ని చంద్రబాబు గమనించారు. వాటిని పట్టుకుని వైసీపీ నేతలు తమను విమర్శిస్తున్నారని, అయితే ఇటువంటి వారిపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించడం ఇప్పుడు అధికార వర్గాల్లో చర్చగా మారింది. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అధికారులను తన నియంత్రణలో ఉంచుకుంటారు. కానీ ఈసారి మాత్రం అలా జరగడం లేదు. అధికారులు సమావేశాల్లో మాత్రం చెప్పినట్లే విన్నట్లు తలూపుతున్నారు. కానీ బయటకు వెళ్లిన తర్వాత మాత్రం తమ పని తాము చేసుకుని వెళుతున్నారు. మరొకవైపు ఇటు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి రావడం, పనుల వత్తిడితో పాటు వరస పర్యటనలతో తమకు సమయమే సరిపోవడం లేదన్నది అధికారుల వాదన. అలాగే నిత్యం సమీక్షల పేరుతో ఇలా ఇబ్బంది పెడితే తమ విధి నిర్వహణ చేయడం కూడా కష్టమని కొందరు అధికారుల వాదన. అయితే చంద్రబాబు తాజాగా చేసిన వ్యాఖ్యలు మాత్రం అధికారులకు వార్నింగ్ లుగానే చూడాలి.




# ఫిఫా ఫైనల్‌కు రిఫరీగా విన్సిచ్.. అర్జెంటీనాను కలవరపెడుతోన్న సెంటిమెంట్!

ఫిఫా ప్రపంచ కప్ 2026 ఫైనల్‌కు స్లోవేనియాకు చెందిన స్లావ్కో విన్సిచ్ ప్రధాన రిఫరీగా ఎంపికయ్యారు. ఆదివారం అర్జెంటీనా–స్పెయిన్ మధ్య జరగనున్న టైటిల్ పోరుకు విన్సిచ్ రిఫరీగా వ్యవహరించనున్నట్లు ఫిఫా ప్రకటించింది. ఆయనతో పాటు టోమాజో క్లాంక్నిక్, ఆండ్రాజ్ కోవాసిక్ అసిస్టెంట్ రిఫరీలుగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అయితే ఇప్పుడు అర్జెంటీనాను ఓ సెంటిమెంట్ కలవరపెడుతోంది. విన్సిచ్ రిఫరీగా ఉన్న మ్యాచ్‌లో అర్జెంటీనా ఓటమి పాలైంది. ఈ ప్రపంచ కప్‌లో నిర్వాహకులు, రిఫరీలు అర్జెంటీనాకే అనుకూలంగా ఉన్నారనే విమర్శలు వస్తోన్న నేపథ్యంలో ఫిఫా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఫైనల్ మ్యాచ్‌కు ముందు రిఫరీ కిట్ అందుకున్న సమయంలో విన్సిచ్ భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.విన్సిచ్ తన కెరీర్‌లో అర్జెంటీనా మ్యాచ్‌లకు ఎక్కువసార్లు రిఫరీగా వ్యవహరించలేదు. కానీ 2022 ఖతార్ ప్రపంచ కప్‌లో జరిగిన ఓ మ్యాచ్ మాత్రం ఆయన రికార్డులో ప్రత్యేకంగా నిలిచిపోయింది. 2022 నవంబర్ 22న లుసైల్ స్టేడియంలో అర్జెంటీనా–సౌదీ అరేబియా జట్లు తమ తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌కు విన్సిచ్ రిఫరీగా వ్యవహరించారు. ఎనిమిదో నిమిషంలో అర్జెంటీనాకు పెనాల్టీ ఇచ్చారు. దానిని లియోనెల్ మెస్సి గోల్‌గా మలిచాడు. మ్యాచ్‌లో సౌదీ ఆటగాళ్లకు మొత్తం ఆరు ఎల్లో కార్డులు చూపించారు. అయితే చివరికి ఆ మ్యాచ్ అర్జెంటీనా చరిత్రలోనే ఓ షాకింగ్ పరాజయంగా నిలిచింది. తొలి అర్ధభాగంలో వెనుకబడిన సౌదీ అరేబియా రెండో భాగంలో అద్భుతంగా పుంజుకుని 2–1తో విజయం సాధించింది. ప్రపంచ కప్‌లో మెస్సి నేతృత్వంలోని అర్జెంటీనాకు అది ఊహించని ఎదురుదెబ్బగా మారింది. విన్సిచ్ రిఫరీగా ఉన్నప్పుడు అర్జెంటీనా ఓడిపోయిన ఏకైక మ్యాచ్ ఇదే కావడం విశేషం. ఇప్పుడు మళ్లీ ఆయనే రిఫరీగా ఫైనల్ మ్యాచ్‌కు రావడం మెస్సి సేనను కలవరపెడుతోంది. స్పెయిన్‌కు సంబంధించిన పలు కీలక అంతర్జాతీయ మ్యాచ్‌లకు కూడా విన్సిచ్ రిఫరీగా వ్యవహరించారు. 2017లో కొలంబియాతో జరిగిన స్నేహపూర్వక మ్యాచ్‌లో తొలిసారి స్పెయిన్ మ్యాచ్‌కు ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత యూరో 2020లో స్వీడన్‌తో జరిగిన గ్రూప్ మ్యాచ్‌కు కూడా అంపైర్‌గా ఉన్నారు. 2023లో స్పెయిన్–ఇటలీ మధ్య జరిగిన యూఈఎఫ్ఏ నేషన్స్ లీగ్ సెమీఫైనల్‌కు కూడా విన్సిచ్ రిఫరీగా వ్యవహరించారు. లామిన్ యమాల్ స్పెయిన్ జాతీయ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన తర్వాత కూడా విన్సిచ్ ఆ జట్టు మ్యాచ్‌లకు రిఫరీగా ఉన్నారు. యూరో 2024లో ఇటలీపై స్పెయిన్ 1–0తో గెలిచిన మ్యాచ్‌కు, అలాగే ఫ్రాన్స్‌తో జరిగిన సెమీఫైనల్‌కు కూడా ఆయనే రిఫరీ. అర్జెంటీనా మ్యాచ్‌ల్లో రిఫరీ నిర్ణయాలు తరచూ చర్చకు వస్తున్న నేపథ్యంలో.. న్యూయార్క్‌లో జరగనున్న ఫైనల్‌లో స్లావ్కో విన్సిచ్‌పై అందరి దృష్టి నెలకొంది. మెస్సి సేనకు ఈసారి అదృష్టం కలిసొస్తుందా.. లేక 2022 జ్ఞాపకాలు వెంటాడుతాయా? అనేది ఆసక్తికరంగా మారింది.



# ఫిఫాలో ఇంగ్లండ్– ఫ్రాన్స్ మధ్య థర్డ్ ప్లేస్ మ్యాచ్.. ఎందుకు నిర్వహిస్తారంటే..



ఫిఫా వరల్డ్ కప్‌లో ఫైనల్‌కు ముందు జరిగే మూడో స్థానం (థర్డ్ ప్లేస్ ప్లే ఆఫ్) మ్యాచ్‌పై ప్రతి టోర్నీలోనూ చర్చ జరుగుతూనే ఉంటుంది. సెమీఫైనల్లో ఓడిన రెండు జట్లు తలపడే ఈ మ్యాచ్‌ను కొందరు అవసరం లేని పోరుగా భావిస్తే.. మరికొందరు మాత్రం కాంస్య పతకం కోసం జరిగే ప్రతిష్ఠాత్మక పోరుగా చూస్తారు. అందుకే దీనికి 'బ్రాంజ్ ఫైనల్' అని పేరొచ్చింది. ఈసారి సెమీఫైనల్లో ఓడిన ఇంగ్లండ్, ఫ్రాన్స్ జట్లు జులై 18న మయామిలోని హార్డ్ రాక్ స్టేడియంలో మూడో స్థానం కోసం తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో అసలు ఈ బ్రాంజ్ ఫైనల్ ఎందుకు నిర్వహిస్తారని నెట్టింట చర్చ మొదలైంది.ప్రపంచ కప్‌లో ప్రతి అదనపు మ్యాచ్.. ఫిఫాకు టికెట్ విక్రయాలు, ప్రసార హక్కులు, ప్రకటనల రూపంలో అదనపు ఆదాయాన్ని తీసుకొస్తుంది. అలాగే సెమీఫైనల్స్, ఫైనల్ మధ్య ఉండే విరామాన్ని భర్తీ చేయడంతో పాటు అభిమానులకు మరో ఆసక్తికర పోటీని అందిస్తుంది. అంతేకాదు.. ఈ మ్యాచ్ ఫలితం ఫిఫా ప్రపంచ ర్యాంకింగ్స్‌పై కూడా ప్రభావం చూపుతుంది. గెలిచిన జట్టుకు కాంస్య పతకం మాత్రమే కాదు.. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానం, భవిష్యత్ టోర్నీల్లో కూడా ప్రయోజనం లభించే అవకాశం ఉంటుంది. 1934 ప్రపంచ కప్ నుంచి థర్డ్ ప్లేస్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. తొలి ప్రపంచ కప్ (1930)లో మాత్రం ఈ మ్యాచ్ లేదు. ఆ టోర్నీలో అమెరికాను గోల్ తేడా ఆధారంగా మూడో స్థానంలో నిలిచిన జట్టుగా ప్రకటించారు. 1950 ప్రపంచ కప్‌లో రౌండ్–రాబిన్ విధానం అమలు చేయడంతో ఈ మ్యాచ్ జరగలేదు. 1954 నుంచి మాత్రం ప్రతి ప్రపంచ కప్‌లో ఇది తప్పనిసరిగా కొనసాగుతోంది. అయితే ఈ థర్డ్ ప్లేస్ మ్యాచ్ విజేతకు ప్రత్యేకంగా ట్రోఫీ అంటూ ఉండదు. కానీ గెలిచిన జట్టుకు కాంస్య పతకాలు అందజేస్తారు. నాలుగో స్థానంలో నిలిచిన జట్టుతో పోలిస్తే విజేతకు 2 మిలియన్ డాలర్లు అదనపు ప్రైజ్‌మనీ లభిస్తుంది. మూడో స్థానంలో నిలిచిన జట్టుకు మొత్తం 29 మిలియన్ డాలర్లు, నాలుగో స్థానంలో నిలిచిన జట్టుకు 27 మిలియన్ డాలర్లు అందుతాయి. థర్డ్ ప్లేస్ మ్యాచ్‌ల్లోనే ప్రపంచ కప్ చరిత్రలో కొన్ని అరుదైన రికార్డులు నమోదయ్యాయి. 2002లో దక్షిణ కొరియాపై టర్కీ ఆటగాడు హకాన్ షుకూర్ కేవలం 11 సెకన్లలో గోల్ చేసి ప్రపంచ కప్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన గోల్ నమోదు చేశాడు. అలాగే 1958 ప్రపంచ కప్‌లో ఫ్రాన్స్ దిగ్గజం జస్ట్ ఫాంటైన్ థర్డ్ ప్లేస్ మ్యాచ్‌లో నాలుగు గోల్స్ చేయడంతో ఆ టోర్నీలో మొత్తం 13 గోల్స్ సాధించి గోల్డెన్ బూట్ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. ఇప్పటికీ ఒకే ప్రపంచ కప్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా అతడి రికార్డు చెక్కు చెదరలేదు. థర్డ్ ప్లేస్ మ్యాచ్‌లో చేసిన గోల్స్ కూడా అధికారిక ప్రపంచ కప్ గణాంకాల్లోనే లెక్కిస్తారు. అందువల్ల గోల్డెన్ బూట్ పోరులో ఈ మ్యాచ్ కీలకంగా మారే అవకాశం ఉంటుంది. ఈసారి గోల్డెన్ బూట్ రేసులో అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సి ఎనిమిది గోల్స్‌తో ముందంజలో ఉండగా.. ఫ్రాన్స్ స్టార్ ఎంబాపె కూడా ఎనిమిది గోల్స్‌తో సమానంగా ఉన్నాడు. అసిస్టుల ఆధారంగా మెస్సికి ఆధిక్యం ఉంది. ఇంగ్లండ్ ఆటగాళ్లు హ్యారీ కేన్, జూడ్ బెల్లింగ్‌హామ్ తలో ఆరు గోల్స్‌తో ఉన్నారు. దీంతో థర్డ్ ప్లేస్ మ్యాచ్ గోల్డెన్ బూట్ పోరును ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# రోహిత్ రిటైర్‌మెంట్ వార్తల వేళ.. రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు



2027 జరిగే వన్డే ప్రపంచకప్‌లో ఆడాలనేదే టీం ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ టార్గెట్. కానీ, లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగే మూడో వన్డేనే అతడికి చివరి మ్యాచ్ అంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే టి–20, టెస్టులకు రిటైర్‌మెంట్ ప్రకటించిన రోహిత్.. మూడో వన్డే తర్వాత వన్డేలకు కూడా రిటైర్‌మెంట్ ప్రకటిస్తాడని వార్తలు వినిపిస్తున్నాయి. గత రెండు మ్యాచుల్లోనూ రోహిత్ పెద్దగా ప్రభావం చూపకపోవడంతో మేనేజ్‌మెంట్ రోహిత్‌ని కన్విన్స్ చేసిందని సమాచారం. రోహిత్ శర్మ తల్లిదండ్రులు కూడా లార్డ్స్‌కి వచ్చారని.. అతడు వీడ్కోలు పలకడం పక్కా అని తెలుస్తోంది. ఈ క్రమంలో ఓ వీడియో వైరల్ అవుతోంది. రెండో వన్డేలో భారత ఇన్నింగ్స్ సమయంలో రోహిత్ పక్కన విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా కూర్చున్నారు. అందులో విరాట్ భావోద్వేగంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మరోవైపు మ్యాచ్ జరుగుతున్నప్పుడు రోహిత్‌ను ప్రశంసిస్తూ.. రవిశాస్త్రి కామెంట్రీలో చెప్పడం గమనార్హం. "రోహిత్ చాన్నాళ్లుగా అద్భుతంగా ఆడాడు. టి–20 ప్రపంచకప్‌ను అందించాడు. కాస్తలో వన్డే ప్రపంచకప్ కూడా వచ్చేదే. ఇక ప్రపంచకప్‌లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్‌గ ఘనత సాధించాడు. అందులో 2019 ఎడిషన్‌లో యుకె గడ్డపైనే సాధించడం గమనార్హం" అని రవిశాస్త్రి అన్నాడు. దీంతో లార్డ్స్ వేదికగా ఆడబోయే చివరి వన్డేలో రోహిత్ శర్మ సెంచరీ చేసే అవకాశం ఉందని పరోక్షంగా చెప్పాడు.

# మహిళల హాకీ ప్రపంచ కప్ 2026: భారత జట్టు ప్రకటన



ఎఫ్ఐహెచ్ మహిళల హాకీ ప్రపంచ కప్ 2026 కోసం భారత జట్టును హాకీ ఇండియా ప్రకటించింది. నెదర్లాండ్స్, బెల్జియం సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ మెగా టోర్నీలో భారత జట్టుకు సలీమా టెటే కెప్టెన్‌గా వ్యవహరించనుంది. మొత్తం 20 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రధాన కోచ్ స్జోర్డ్ మారైన్ ఎంపిక చేశారు. ఆగస్టు 15 నుంచి 30 వరకు జరిగే ప్రపంచ కప్‌కు ముందు బెంగళూరులో జాతీయ శిక్షణ శిబిరంలో భారత జట్టు కసరత్తులు చేస్తోంది. ఇటీవల న్యూజిలాండ్‌లో జరిగిన ఎఫ్ఐహెచ్ నేషన్స్ కప్‌లో ఓటమి లేకుండా టైటిల్ గెలిచిన ఆటగాళ్లకు ఈ జట్టులో ప్రాధాన్యం లభించింది..ప్రపంచ కప్‌లో భారత్ పూల్–డి లో చోటు దక్కించుకుంది. ఈ గ్రూప్‌లో చైనా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా జట్లు ఉన్నాయి. నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టెల్‌వీన్‌లో ఉన్న వాగెనర్ హాకీ స్టేడియంలో భారత్ తన లీగ్ మ్యాచ్‌లన్నింటినీ ఆడనుంది. ఆగస్టు 16న చైనా, ఆగస్టు 18న దక్షిణాఫ్రికా, ఆగస్టు 20న ఇంగ్లండ్ జట్లతో భారత్ తలపడనుంది.

# ఫిఫా ఫైనల్స్‌కు అర్జెంటీనా అధ్యక్షుడు దూరం.. కారణం ఇదే!



ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫైనల్‌కు అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ హాజరుకావడం లేదని ప్రకటించారు. ఆదివారం అర్జెంటీనా–స్పెయిన్ జట్లు ఫైనల్ పోరులో తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించకుండా.. తన అధికారిక నివాసంలోనే టీవీలో చూస్తానని వెల్లడించారు. దీనికి కారణం తాను నమ్మే ఓ సెంటిమెంట్ అని స్పష్టం చేశారు.టోర్నీలో ఇప్పటివరకు అర్జెంటీనా ఆడిన ఏడు మ్యాచ్‌లను కూడా అధ్యక్ష భవనం 'ఒలివోస్'లోనే వీక్షించానని, ఆ ఏడు మ్యాచ్‌ల్లోనూ జట్టు విజయం సాధించిందని మిలీ తెలిపారు. అదే సెంటిమెంట్‌ను ఫైనల్‌లోనూ కొనసాగిస్తానని చెప్పారు. ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే.. ప్రతి మ్యాచ్ సమయంలో తాను ధరించే ప్రత్యేక జాకెట్‌ను కూడా మార్చబోనని మిలీ వెల్లడించారు. 'స్విట్జర్లాండ్‌తో మ్యాచ్ రోజున చలి కారణంగా ఓ బరువైన జాకెట్ వేసుకున్నాను. వేడిగా అనిపించి మధ్యలో దాన్ని తీసేశాను. వెంటనే ప్రత్యర్థి గోల్ చేసింది. మళ్లీ జాకెట్ వేసుకున్నాక దాన్ని తీయలేదు. అప్పటి నుంచి అదే జాకెట్‌తోనే మ్యాచ్‌లు చూస్తున్నాను' అని ఆయన చెప్పారు.అర్జెంటీనాలో ఇలాంటి సెంటిమెంట్లను 'కాబాలాస్' అని పిలుస్తారు. జట్టు గెలవాలని అదే దుస్తులు ధరించడం, ఒకటే చోట కదలకుండా కూర్చొని మ్యాచ్ చూడడం, మ్యాచ్‌ల మధ్య జెర్సీ ఉతక్కపోవడం వంటి ఆచారాలను అభిమానులు కచ్చితంగా పాటిస్తుంటారు. అర్జెంటీనా అధ్యక్షులు వరల్డ్ కప్ మ్యాచ్‌లకు దూరంగా ఉండే సంప్రదాయానికి కూడా ఓ చరిత్ర ఉంది. 1990 ప్రపంచ కప్ సందర్భంగా అప్పటి అధ్యక్షుడు కార్లోస్ మెనెమ్.. తమ జట్టు ఆడే మ్యాచ్‌కు హాజరయ్యారు. ఆ మ్యాచ్‌లో అర్జెంటీనా తొలి మ్యాచ్‌లో కామెరూన్ చేతిలో సంచలన ఓటమి చవిచూసింది. అప్పటి నుంచి ఆయనను అభిమానులు 'ముఫా' (దురదృష్టాన్ని తెచ్చేవాడు)గా అభివర్ణించారు. అప్పటి నుంచి అధికారంలో ఉన్న ఏ అర్జెంటీనా అధ్యక్షుడూ జాతీయ జట్టు వరల్డ్ కప్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించడం మానేశారు.

# తొలిసారి జపాన్ ఓపెన్ సెమీస్‌కి పివి సింధు

ఇన్నేళ్ల సుదీర్ఘ కెరీర్‌లో పివి సింధు తొలిసారి జపాన్ ఓపెన్ సెమీస్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్ స్టార్ నొజుమి ఒకుహరతో సింధు తలపడాల్సి ఉ:ది. కానీ, ఒకుహర వైదొలగడంతో సింధుకి వాకోవర్ లభించింది. దీంతో ఆమె సెమీస్‌కు దూసుకెళ్లింది. రెండు ఒలింపిక్ పతకాలు సాధించిన సింధు ఇప్పటివరకూ జపాన్ ఓపెన్ సెమీస్‌కి చేరుకోలేకపోయింది. ఇప్పుడు సెమీస్‌లో ఒలింపిక్ ఛాంపియన్ చైనాకు చెందిన చెన్ యుఫైతో తలపడనుంది. అలాగే 15 ఏళ్ల తర్వాత భారత మహిళ షెట్లర్ జపాన్ ఓపెన్ 750 టోర్నీలో సెమీఫైనల్‌కు చేరడం గమనార్హం. చివరిసారిగా 2011లో సైనా నెహ్వాల్ సమీస్‌కు చేరింది. అయితే అక్కడ ఆమెకు ఓటమి ఎదురైంది. జర్మనీకి చెందిన జులియనె చేతిలో సైనా ఓటమి పాలైంది. ఇప్పుడు సింధు ఫైనల్‌కు చేరుకుంటే తొలి భారత మహిళ షెట్లర్‌గా ఘనత సాధించే అవకాశం ఉంటుంది.





# సినిమా



## 24న సందడి చేయనున్న 'జన నాయగన్'

### ఓవర్‌సీస్‌లో అన్‌కట్ వర్షన్ విడుదల




ఏడు నెలల నిరీక్షణకు చెక్ పెడుతూ.. 'జన నాయగన్' జులై 24న సందడి చేయనుంది. విజయ్ కథానాయకుడిగా తెరకెక్కిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు పలు సూచనలు చేసిన విషయం తెలిసిందే. బోర్డు చెప్పిన మార్పులను చేసి చిత్రబృందం దీన్ని విడుదల చేసేందుకు సిద్ధమైంది. అయితే ఓవర్సీస్‌లో మాత్రం ఈ సినిమా అన్‌కట్ వెర్షన్ విడుదల కానుంది. భారత్‌లో పలు కట్స్ విధించినప్పటికీ, యూకే లో మాత్రం ఈ చిత్రం ఎలాంటి కట్స్ లేకుండా ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కడ ఈ సినిమాను ఎలాంటి మార్పుల్లేకుండానే విడుదల చేసేందుకు అనుమతి లభించింది. ఇక విజయ్ ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి కావడంతో సినిమా టైటిల్ కార్డులోన ా మార్పు చేశారు. గతంలో దళపతి విజయ్ అనే టైటిల్ కార్డు.. ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌గా మారనుంది. హెచ్.విన ోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమ ాకు సెన్సార్ బోర్డు 12 మార్పులు సూచించి 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. విజయ్ (నేతృత్వ ంలోని రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ప్రస్తావన ఉన్న డైలాగ్‌లను తొలగించడంతో పాటు కొన్ని పదాలను మ్యూట్ చేయాలని.. మరికొన్ని సన్నివేశ ాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో త్వరలోనే దీని రిలీజ్ ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## మళ్లీ బిజీగా మారిన నటి లయ

### వదలను సినిమా 17న విడుదల



అందాల నటి లయ 'భద్రం కొడుకో' చిత్రంతో బాలనటిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 'స్వయంవరం'తో హీరోయిన్ గా ఎదిగింది. ఫస్ట్ ఇన్నింగ్స్ లో పలు అర్థవంతమైన చిత్రాలలో నటించిన లయ... ఉత్తమ నటిగా నంది అవార్డులు అందుకుంది. అయితే ఆ తర్వాత వివాహానంతరం అమెరికాకు వెళ్ళిపోవడంతో కొన్నేళ్ళు నటనకు దూరంగా ఉంది. ఆ మధ్య రవితేజ 'అమర్ అక్బర్ ఆంథోని' మూవీలో తన కూతురుతో కలిసి మెరుపులా మెరిసన లయ... గత యేడాది 'తమ్ముడు' సినిమాతో రీ-ఎంట్రీ ఇచ్చింది. నితిన్ హీరోగా నటించిన ఆ సినిమా లయ అక్కగా నటించింది. కానీ ఆ సినిమా నిరాశ పర్చింది. ఆ తర్వాత తనకు బాగా కలిసి వచ్చిన శివాజీ సరసన లయ 'సంప్రదాయని సుప్పిని సుద్దపూసని' చిత్రంలో నాయికగా నటించింది. కానీ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. గతంలో జగపతిబాబు సరసన 'మనోహరం'లో నటించి మంచి పేరు తెచ్చుకున్న లయ ఇప్పుడు మరోసారి ఆయనతోనే 'వదలా' చిత్రంలో చేస్తోంది. హృతికా శ్రీనివాస్ కీలక పాత్ర పోషించిన 'వదలా' హారర్ నేపథ్యంలో తెరకెక్కిన ఫ్యామిలీ డ్రామా. ఈ సినిమాను ఆకెళ్ళ వి కృష్ణ తెరకెక్కించాడు. మూడు వారాల క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమాకు మరింత మెరుగులద్ది జూలై 17న విడుదల చేస్తున్నట్టు జగపతి బాబు తెలిపారు. విశేషం ఏమంటే... గతంలో శ్రీకాంత్ సరసన పలు చిత్రాలలో నటించిన లయ ఇప్పుడు 'మిస్టర్ మిడిల్ క్లాస్'మూవీలో హీరోయిన్ గా నటించింది. ఇందులో రాజేంద్ర ప్రసాద్ వేంకటేశ్వర స్వామిగా నటిస్తున్నారు. ఈ సోషియో ఫాంటసీ మూవీని జి. నాగేశ్వరరెడ్డి డైరెక్ట్ చేశారు. ఈ సినిమా కూడా జూలై 17నే రాబోతోంది. ఇలా సెకండ్ ఇన్నింగ్స్‌లో లయ హీరోయిన్ గా నటించిన రెండు సినిమాలు ఒకే రోజు రావడం కాకతాళీయం.ఇదే విషయాన్ని 'వదలా' చిత్ర నిర్మాతల్లో ఒకరైన తమ్మారెడ్డి భరద్వాజ దగ్గర ప్రస్తావించినప్పుడు ఆయన చాలా స్పోర్టివ్‌గా ఈ అంశాన్ని తీసుకున్నారు. 'ప్రతి వారం ఐదారు సినిమాలు వస్తూనే ఉంటాయి. అందులో బాగున్న సినిమాలను ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. లయ నటించిన రెండు సినిమాలు ఒకే రోజు రావడం తప్పేమీ కాదు. నిర్మాతలం ఎవరి వీలును బట్టి వాళ్ళం సినిమాలు రిలీజ్ చేస్తుంటాం. ఏ సినిమా బాగుంటే అది ఆడుతుంది... అంతే!' అని అన్నారు. ఈ వీకెండ్‌లో ఎనిమిది చిత్రాలు విడుదల అవుతుండగా, అందులో లయవి రెండు సినిమాలు. మరి వీటిల్లో ఏయే సినిమాలు ప్రేక్షకాదరణ పొందుతాయో చూడాలి.

## 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' టీజర్ విడుదల

మలయాళ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో తొలిసారిగా పూర్తి స్థాయి తెలుగు పాత్రలో నటిస్తున్న చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. విభిన్న కథాంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ఫహాద్ ఈసారి మరో ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రానికి శశాంక్ యేలేటి దర్శకుడిగా పరిచయం అవుతుండగా, 'బాహుబలి' నిర్మాత శోభు యార్లగడ్డతో పాటు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కుమారుడు ఎస్.ఎస్. కార్తికేయ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ చివరి దశకు చేరుకున్న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం చిత్రబృందం అధికారికంగా టీజర్‌ను విడుదల చేసింది. విడుదలైన కొద్ది సేపటికే టీజర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. టీజర్‌ను పరిశీలిస్తే.. ఫహాద్ ఫాజిల్ ఒక మెజీషియన్ పాత్రలో కనిపిస్తున్నారు. చిన్నారి ముందు వరుసగా మ్యాజిక్ ట్రిక్స్ చేస్తూ ఆమెను అలరిస్తుంటాడు. అయితే ఆ ఆటలో భాగంగా చిన్నారిని మాయంచేసే ప్రయత్నం చేస్తాడు. కానీ ఆ తర్వాత ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయి. సాధారణంగా కనిపించిన ఆ చిన్నారి ఒక్కసారిగా వింతగా ప్రవర్తించడం మొదలుపెడుతుంది. ఆత్మ ఆవహించినట్లు విచిత్రమైన శక్తులను ప్రదర్శిస్తూ మెజీషియన్‌కే షాక్ ఇస్తుంది. పరిస్థితి చేతికి అందకుండా పోవడంతో భయపడిన ఫహాద్ అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తాడు. అయితే ఆ చిన్నారి అతడిని వెంటాడుతూ కనిపించడం టీజర్‌ను మరింత ఉత్కంఠభరితంగా మార్చింది.హారర్, ఫాంటసీ, థ్రిల్లర్ అంశాలను కలగలిపి రూపొందించిన ఈ టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా చివర్లో వచ్చే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్‌తో పాటు సారా పాలేకర్, సౌరభ్ సచ్‌దేవ్ కీలక పాత్రల్లో




నటిస్తున్నారు. వినూత్న కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నటీనటుల పాత్రలు కూడా ప్రత్యేకంగా ఉండనున్నట్లు టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.



## ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై పుకార్లు

### అలాంటిదేమీ లేదంటూ టీమ్ వెల్లడి

జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా జూలై 18న తారక్ కీలక ప్రకటన చేయనున్నారని, అభిమాన సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించ నున్నారనే వార్తలు వైరల్ అయ్యాయి. ఈ ప్రచారం సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారడంతో తాజాగా ఎన్టీఆర్ టీమ్ అధికారికంగా స్పందించి పూర్తి స్పష్టత ఇచ్చింది. ఇటీవల తమిళనాడులో నటుడు విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించి విజయాన్ని అందుకున్న నేపథ్యంలో, అదే తరహాలో జూనియర్ ఎన్టీఆర్ కూడా రాజకీయాల్లోకి రాబోతున్నారనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. గతంలో 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించడం, అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం కావడం వంటి పరిణామాలను ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో అనేక కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ వార్తలన్నింటికీ ఎన్టీఆర్ టీమ్ ఆదివారం విడుదల చేసిన అధికారిక ప్రకటనతో చెక్ పడింది. టీమ్ విడుదల చేసిన ప్రకటనలో, జూలై 18న రాజకీయ ప్రకటన ఉంటుందంటూ ప్రచారంలో ఉన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఆ రోజు నిర్వహించబోయే కార్యక్రమం 'ఊరు వాడ' పేరుతో ఇప్పటికే ముందుగానే ప్రణాళికాబద్ధంగా రూపొందించిన ఒక సామాజిక కార్యక్రమమని వెల్లడించింది. ఈ కార్యక్రమం ద్వారా 'ఊరు వాడ' కార్యక్రమం లక్ష్యం, ఉద్దేశ్యం, విజన్‌ను ప్రజలకు పరిచయం చేయనున్నట్లు పేర్కొంది. దీనికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తెలిపింది. 'ఊరు వాడ' కార్యక్రమానికి సంబంధించిన వేదిక, సమయం, పూర్తి కార్యాచరణ వివరాలను త్వరలోనే జూనియర్ ఎన్టీఆర్ అధికారిక సోషల్ మీడియా వేదికల ద్వారా వెల్లడిస్తామని టీమ్ పేర్కొంది. అలాగే మీడియా సంస్థలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, సోషల్ మీడియా ఖాతాలు ధృవీకరించని సమాచారాన్ని ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేసింది. ఎలాంటి వార్తనైనా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే ప్రచురించాలని కోరుతూ, తప్పుడు ప్రచారం వల్ల అభిమానుల్లో అనవసర గందరగోళం ఏర్పడుతుందని తెలిపింది.



Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. "RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com